

# ప్రజాస్ఫూర్తి

PRAJASPOORTHI TELUGU DAILY

తెలుగు దినపత్రిక

PS NEWS

మేడ్చల్ - మల్కాజిగిరి | ఎడిటర్ - గడ్డమీది బాలరాజు | ఆదివారం 23-08-2026 | సంపుటి - 31 | సంచిక - 90 | రూ : 4 | పేజీలు: 8


## హైదరాబాద్‌లో

# యూనివర్సిటీ ఆఫ్ లండన్ క్యాంపస్!

### సంసిద్ధత తెలిపిన వర్సిటీ ప్రతినిధులు

- విద్య, పరిశోధనల్లో సహకారానికి ముందుకొచ్చిన కేంబ్రిడ్జి
- లండన్ పర్యటనలో భాగంగా చర్చలు జరిపిన సీఎం రేవంత్‌రెడ్డి బృందం



హైదరాబాద్: హైదరాబాద్ నగరాన్ని ప్రపంచస్థాయి విజ్ఞానకేంద్రంగా తీర్చిదిద్దాలన్న తెలంగాణ ప్రభుత్వ లక్ష్యంలో భాగస్వాములు కావాలని సీఎం రేవంత్‌రెడ్డి కేంబ్రిడ్జి యూనివర్సిటీ ప్రతినిధులను కోరారు. హైదరాబాద్‌లో విద్యాకార్యక్రమాల నిర్వహణ, సంయుక్త పరిశోధనలు, యువ పారిశ్రామికవేత్తలకు అవసరమైన ఇంక్యుబేషన్, స్టార్టప్‌ల అభివృద్ధికి సహకారం అందించేందుకు ప్రభుత్వం, యూనివర్సిటీ అవగాహనకు వచ్చినట్లు తెలిపారు. హైదరాబాద్‌లో క్యాంపస్ ఏర్పాటుచేసేందుకు యూనివర్సిటీ ఆఫ్ లండన్ సంసిద్ధత తెలిపిందని వెల్లడించారు. శనివారం సీఎం రేవంత్‌రెడ్డి నేతృత్వంలోని తెలంగాణ రైజింగ్ ప్రతినిధి బృందం కేంబ్రిడ్జి, యూనివర్సిటీ ఆఫ్ లండన్ విద్యావేత్తల బృందంతో సమావేశమైంది. విద్య, పరిశోధన రంగాల్లో భాగస్వామ్య అవకాశాలపై విస్తృతంగా చర్చించింది. ఈ సమావేశంలో ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి శ్రీధర్‌బాబు, సీఎం సలహాదారు రామకృష్ణారావు, ప్రత్యేక ప్రధాన కార్యదర్శి జయేశ్ రంజన్ పాల్గొన్నారు. కేంబ్రిడ్జి వర్సిటీతో జరిగిన సమావేశంలో యూనివర్సిటీ ఆఫ్ కేంబ్రిడ్జి జడ్జ్ బిజినెస్ స్కూల్ ప్రతినిధులు ప్రొఫెసర్ జైదీప్ ప్రభు, ప్రొఫెసర్ వెంకట శిరీష్ గండికోట పాల్గొన్నారు. ప్రపంచంలోని అత్యుత్తమ విద్యాసంస్థలకు హైదరాబాద్‌లో ఉన్న అవకాశాలను ప్రభుత్వ ప్రతినిధి బృందం వివరించింది. తెలంగాణతో కలిసి పనిచేసేందుకు సిద్ధంగా ఉన్నట్లు జడ్జ్ బిజినెస్ ప్రతినిధులు వెల్లడించారు. అనంతరం యూనివర్సిటీ ఆఫ్ తరువాయి 2లో

## కుప్పకూలిన ఏడు అంతస్తుల అక్రమ నిర్మాణం





- ఇద్దరు కార్మికుల మృతి
- పక్క అపార్ట్‌మెంట్ వాసులకు గాయాలు

సైబరాబాద్, ప్రజాస్ఫూర్తి :మాదాపూర్‌లోని అంజయ్య నగర్‌లో నాలా పక్కనే కేవలం 50 గజాల స్థలంలో అక్రమంగా నిర్మిస్తున్న ఏడు అంతస్తుల భవనం శుక్రవారం అకస్మాత్తుగా కుప్పకూలింది. ఈ భవనం పక్కనే ఉన్న మరో అపార్ట్‌మెంట్‌పై పడడంతో ఆ భవనం కూడా తీవ్రంగా దెబ్బతిన్నది.ఈ ప్రమాదంలో పక్కనే ఉన్న భవనంలో నివసిస్తున్న పలువురికి గాయాలు కాగా, ఇద్దరు కార్మికులు చనిపోయారు. మరికొందరు ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నారు. స్థానికుల సమాచారం ప్రకారం... అంజయ్య నగర్‌లో నాలా సమీపంలో ఉన్న 50 గజాల స్థలంలో యజమానులు అక్రమంగా ఏడు అంతస్తుల భవన నిర్మాణం చేపట్టారు.తగిన అనుమతులు లేకుండా,నిబంధనలు ఉల్లంఘిస్తూ నిర్మాణం కొనసాగుతున్న సమయంలోనే భవనం అకస్మాత్తుగా కూలిపోయింది. కూలిన భవనం పక్కనే ఉన్న అపార్ట్‌మెంట్‌పై పడడంతో ఆ భవనం తరువాయి 2లో

## సంస్కరణలు పూర్తయ్యాయి..

### ఇక 100 శాతం ఫలితాలే లక్ష్యం: నారా లోకేశ్



- విజయనగరం దాసన్నపేటలో క్లస్టర్ స్కూల్ కాంప్లెక్స్ సమావేశం
- హాజరైన విద్యాశాఖ మంత్రి నారా లోకేశ్
- ప్రతినెలా క్లస్టర్ స్కూల్ సమావేశాలకు హాజరవుతానని మంత్రి హామీ
- ఈ ఏడాది మరో 3 వేల టీచర్ పోస్టుల భర్తీకి ప్రభుత్వం నిర్ణయం
- నైతిక విలువల పెంపునకు ప్రత్యేక పాఠ్యాంశాలు రూపొందించామని వెల్లడి
- ఆంధ్రప్రదేశ్ విద్యావ్యవస్థను దేశంలోనే నంబర్ వన్‌గా నిలుపుతామని ప్రకటన

2లో

## బీజేపీ కొత్త టీమ్‌తో ప్రధాని మోదీ భేటీ

- ఢిల్లీలో బీజేపీ నూతన జాతీయ కార్యవర్గంతో ప్రధాని మోదీ సమావేశం
- కొత్త ఆలోచనలతో పార్టీని బలోపేతం చేయాలని బృందానికి దిశానిర్దేశం
- యువతను లక్ష్యంగా చేసుకుని 'యువ సంవాద్' కార్యక్రమాలపై ప్రత్యేక దృష్టి
- యూపీ, పంజాబ్ ఎన్నికల సన్నద్ధతపై త్వరలో పార్టీ సమీక్ష
- 'వందేమాతరం'పై కాంగ్రెస్ వైఖరిని విమర్శిస్తూ బీజేపీ తీర్మానం



ప్రధానమంత్రి నరేంద్ర మోదీ శనివారం ఢిల్లీలోని పార్టీ ప్రధాన కార్యాలయంలో బీజేపీ నూతన జాతీయ పదాధికారులతో సమావేశమయ్యారు. కొత్త ఆలోచనలు, దృక్పథాలతో పార్టీని మరింత బలోపేతం చేయాలని, ప్రజలతో పార్టీకి ఉన్న సంబంధాలను మరింతగా పెంచుకోవాలని ఈ సందర్భంగా ఆయన పిలుపునిచ్చారు. సంస్థాగత సమావేశాలు ఇలాంటి కొత్త ఆలోచనలకు వేదికగా నిలుస్తాయని ఆయన అభిప్రాయపడ్డారు. సమావేశం అనంతరం ప్రధాని మోదీ సోషల్ మీడియా ప్లాట్‌ఫామ్ ఎక్స్‌లో ఫొటోలను పంచుకున్నారు. "సంస్థాగత సమావేశాలు పార్టీని బలోపేతం చేయడానికి, ప్రజలతో సంబంధాలు పెంచుకోవడానికి కొత్త ఆలోచనలను అందిస్తాయి. కొత్త బృందంతో సమావేశం అద్భుతంగా జరిగింది," అని ఆయన పేర్కొన్నారు. పార్టీ కార్యాలయానికి విచ్చేసిన ప్రధానికి బీజేపీ తరువాయి 2లో

## రాకెట్ల తయారీకి ఇస్రో గుడ్‌బై..

### ప్రైవేట్ రంగానికి కీలక బాధ్యతలు!



- లాంచ్ వెహికల్స్ తయారీ నుంచి క్రమంగా తప్పుకోనున్న ఇస్రో
- ప్రైవేట్ రంగానికి రాకెట్ల తయారీ, ఉత్పత్తి బాధ్యతలు
- ఎస్ఎస్ఎల్‌వీ టెక్నాలజీ, ఉత్పత్తి హక్కులు ఇప్పటికే హెచ్ఏఎల్‌కు బదిలీ
- తదుపరి దశలో పీఎస్ఎల్‌వీ, ఎల్‌వీఎం3 తయారీ
- ఇకపై ఇస్రో పరిశోధన, అత్యాధునిక సాంకేతికతలపై దృష్టి

2లో



## ఒడిశా తీరంలో ప్రమాదం..

### బంగాళాఖాతంలో మునిగిన కార్గో నౌక

- బంగాళాఖాతంలో మునిగిపోయిన పనామా కార్గో నౌక
- ఒడిశా నుంచి సింగపూర్‌కు వెళుతుండగా జరిగిన ప్రమాదం
- నౌకలో 24 మంది సిబ్బంది.. ఎక్కువమంది చైనీయులు
- రంగంలోకి దిగిన ఇండియన్ కోస్ట్ గార్డ్, నేవీ.. కొనసాగుతున్న సహాయక చర్యలు

ఒడిశా తీరానికి సమీపంలోని బంగాళాఖాతంలో శనివారం ఒక భారీ సరుకు రవాణా (కార్గో) నౌక మునిగిపోయింది. పనామా పతాకంతో ప్రయాణిస్తున్న ఈ నౌక, ఒడిశా నుంచి సింగపూర్‌కు ఇనుప ఖనిజం లోడ్‌తో వెళుతుండగా ఈ ప్రమాదం

## సెప్టెంబర్ 1 నుంచి

# విమానాశ్రయాల్లో కొత్త రూల్..

- ఇమ్మిగ్రేషన్ కౌంటర్ల వద్ద ఫిజికల్ బోర్డింగ్ పాస్ తప్పనిసరి కాదు
- డిజిటల్ లేదా ఈ-బోర్డింగ్ పాస్‌తోనే క్లియరెన్స్ పొందవచ్చు
- బోర్డింగ్ పాస్‌పై స్టాంపింగ్ విధానాన్ని పూర్తిగా రద్దు చేసిన ప్రభుత్వం
- దేశంలోని అన్ని అంతర్జాతీయ విమానాశ్రయాల్లో ఈ మార్పులు అమలు

తరువాయి 2లో



విదేశాలకు ప్రయాణించే భారతీయులకు కేంద్ర ప్రభుత్వం తీపి కబురు అందించింది. విమానాశ్రయాల్లో ఇమ్మిగ్రేషన్ ప్రక్రియను మరింత సరళతరం చేస్తూ కీలక నిర్ణయం తీసుకుంది. 2026 సెప్టెంబర్ 1 నుంచి తరువాయి 2లో

# హైదరాబాద్‌లో యూనివర్సిటీ ఆఫ్ లండన్ క్యాంపస్!

హైదరాబాద్: హైదరాబాద్ నగరాన్ని ప్రపంచస్థాయి విజ్ఞానకేంద్రంగా తీర్చిదిద్దాలన్న తెలంగాణ ప్రభుత్వ లక్ష్యంలో భాగస్వాములు కావాలని సీఎం రేవంత్‌రెడ్డి కేంబ్రిడ్జి యూనివర్సిటీ ప్రతినిధులను కోరారు. హైదరాబాద్‌లో విద్యాకార్యక్రమాల నిర్వహణ, సంయుక్త పరిశోధనలు, యువ పారిశ్రామికవేత్తలకు అవసరమైన ఇంక్యుబేషన్, స్టార్టప్‌ల అభివృద్ధికి సహకారం అందించేందుకు ప్రభుత్వం, యూనివర్సిటీ అవగాహనకు వచ్చినట్లు తెలిపారు. హైదరాబాద్‌లో క్యాంపస్ ఏర్పాటుచేసేందుకు యూనివర్సిటీ ఆఫ్ లండన్ సంసిద్ధత తెలిపిందని వెల్లడించారు. శనివారం సీఎం రేవంత్‌రెడ్డి నేతృత్వంలోని తెలంగాణ రైజింగ్ ప్రతినిధి బృందం కేంబ్రిడ్జి, యూనివర్సిటీ ఆఫ్ లండన్ విద్యావేత్తల బృందంతో సమావేశమైంది. విద్య, పరిశోధన రంగాల్లో భాగస్వామ్య అవకాశాలపై విస్తృతంగా చర్చించింది. ఈ సమావేశంలో ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి శ్రీధర్‌బాబు, సీఎం సలహాదారు రామకృష్ణారావు, ప్రత్యేక ప్రధాన కార్యదర్శి జయేశ్ రంజన్ పాల్గొన్నారు. కేంబ్రిడ్జి వర్సిటీతో జరిగిన సమావేశంలో యూనివర్సిటీ ఆఫ్ కేంబ్రిడ్జి జడ్జ్ బిజినెస్ స్కూల్ ప్రతినిధులు ప్రొఫెసర్ జైదీప్ ప్రభు, ప్రొఫెసర్ వెంకట శిరీష్ గండికోట పాల్గొన్నారు. ప్రపంచంలోని అత్యుత్తమ విద్యాసంస్థలకు హైదరాబాద్‌లో ఉన్న అవకాశాలను ప్రభుత్వ ప్రతినిధి బృందం వివరించింది. తెలంగాణతో కలిసి పనిచేసేందుకు సిద్ధంగా ఉన్నట్లు జడ్జ్ బిజినెస్ ప్రతినిధులు వెల్లడించారు. అనంతరం యూనివర్సిటీ ఆఫ్ లండన్ సెనేట్ హౌస్‌లో సీఎం రేవంత్‌రెడ్డి ఆధ్వర్యంలో రౌండ్ టేబుల్ సమావేశం జరిగింది. ఈ సమావేశానికి లండన్ స్కూల్ ఆఫ్ ఎకనామిక్స్ అండ్ పొలిటికల్ సైన్స్ (ఎల్ఎస్ఈ), స్కూల్ ఆఫ్ ఓరియంటల్ అండ్ ఆఫ్రికన్ స్టడీస్ (ఎస్ఓఏఎస్)కు చెందిన ప్రతినిధి బృందాలు హాజరయ్యాయి. హైదరాబాద్‌లో వర్సిటీ క్యాంపస్ ఏర్పాటుచేసేందుకు ఆసక్తిగా ఉన్నట్లు వర్సిటీ ప్రతినిధులు తెలిపారు. వివిధ స్కూళ్లు, విభాగాల ద్వారా విస్తృతస్థాయిలో విద్యాకోర్సులు, వివిధ విద్యా సంబంధ కార్యక్రమాలు అందించేలా క్యాంపస్ ఏర్పాటు చేయనున్నట్లు వెల్లడించారు.

**పెట్టుబడులకు 'లివర్‌పూల్ సిటీ' ఆసక్తి...**

లైఫ్‌సైన్సెస్, టెక్నాలజీ, క్రీడలు, సృజనాత్మక ఆర్థిక వ్యవస్థకు సంబంధించి తెలంగాణతో వ్యూహాత్మక భాగస్వామ్యానికి లండన్‌లోని లివర్‌పూల్ సిటీ డెవలప్‌మెంట్ సంస్థ ఆసక్తి చూపింది. సీఎం రేవంత్‌రెడ్డిని ఆ సంస్థ ప్రతినిధులు సుసాన్ ఫిన్నెగాన్, నూలా గల్లాఘర్, లివర్‌పూల్ ఫుట్‌బాల్ క్లబ్‌కు చెందిన పలువురు మర్యాదపూర్వకంగా కలిశారు. తెలంగాణతో భాగస్వామ్యాన్ని ఖరారుచేసేందుకు అక్టోబరులో ప్రతినిధి బృందం హైదరాబాద్‌ను సందర్శిస్తుందని వెల్లడించారు.

## కుప్పకూలిన
## ఏడు అంతస్తుల అక్రమ నిర్మాణం

సైబరాబాద్, ప్రజాస్ఫూర్తి :మాదాపూర్‌లోని అంజయ్య నగర్‌లో నాలా పక్కనే కేవలం 50గజాల స్థలంలో అక్రమంగా నిర్మిస్తున్న ఏడు అంతస్తుల భవనం శుక్రవారం అకస్మాత్తుగా కుప్పకూలింది. ఈ భవనం పక్కనే ఉన్న మరో అపార్ట్‌మెంట్‌పై పడడంతో ఆ భవనం కూడా తీవ్రంగా దెబ్బతిన్నది.ఈ ప్రమాదంలో పక్కనే ఉన్న భవనంలో నివసిస్తున్న పలువురికి గాయాలు కాగా, ఇద్దరు కార్మికులు చనిపోయారు. మరికొందరు ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నారు. స్థానికుల సమాచారం ప్రకారం... అంజయ్య నగర్‌లో నాలా సమీపంలో ఉన్న 50 గజాల స్థలంలో యజమానులు అక్రమంగా ఏడు అంతస్తుల భవన నిర్మాణం చేపట్టారు.తగిన అనుమతులు లేకుండా,నిబంధనలు ఉల్లంఘిస్తూ నిర్మాణం కొనసాగుతున్న సమయంలోనే భవనం అకస్మాత్తుగా కూలిపోయింది.కూలిన భవనం పక్కనే ఉన్న అపార్ట్‌మెంట్‌పై పడడంతో ఆ భవనం కూడా నష్టపోయింది. ప్రమాదం జరిగిన వెంటనే స్థానికులు,అధికారులు స్పందించి గాయపడిన వారిని ఆసుపత్రికి తరలించారు.ఈ సంఘటనపై స్థానికులు మున్సిపల్ అధికారులపై తీవ్రంగా మండిపడుతున్నారు. “నాలా పక్కనే 50 గజాల స్థలంలో ఏడు అంతస్తుల భవనం నిర్మించేందుకు అనుమతులు ఎలా ఇచ్చారు?” అంటూ ప్రభుత్వం, సంబంధిత అధికారులపై ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. అక్రమ నిర్మాణాలపై కఠిన చర్యలు తీసుకోవాలని, భవిష్యత్తులో ఇలాంటి ప్రమాదాలు జరగకుండా చూడాలని డిమాండ్ చేస్తున్నారు. సంఘటన స్థలానికి చేరుకున్న పోలీసులు, హైడ్రా కమిషనర్ రంగనాథ్,మున్సిపల్ అధికారులు విచారణ ప్రారంభించారు. అక్రమ నిర్మాణం, అనుమతులు లేకపోవడం తదితర అంశాలపై వివరాలు సేకరిస్తున్నారు. గాయపడిన వారి పరిస్థితి స్థిరంగా ఉందని ఆసుపత్రి వర్గాలు తెలిపాయి.

## బీజేపీ కొత్త టీమ్‌తో ప్రధాని మోదీ భేటీ

(మొదటిపేజీ తరువాయి)

అధ్యక్షుడు నితిన్ నబిన్ స్వాగతం పలికారు. ఈ వారం మొదట్లో ప్రకటించిన నితిన్ నబిన్ కొత్త జాతీయ బృందంతో ప్రధాని మోదీ భేటీ కావడం ఇదే తొలిసారి. ఈ కొత్తగా నియమించిన 65 మంది సభ్యుల బృందంలో 51 మంది కొత్త ముఖాలకు అవకాశం కల్పించడం గమనార్హం. రాబోయే రోజుల్లో చేపట్టబోయే పలు సంస్థాగత, ప్రజా సంబంధ కార్యక్రమాలపై ఈ సమావేశంలో చర్చించారు. ముఖ్యంగా యువతతో మమేకం కావడమే లక్ష్యంగా 'యువ సంవాద్' (యువతతో సంప్రదింపులు) కార్యక్రమానికి అధిక ప్రాధాన్యత ఇవ్వాలని నిర్ణయించారు. 14 ఏళ్లు పైబడిన యువతను లక్ష్యంగా చేసుకుని ప్రత్యేక కార్యక్రమాలు రూపొందిస్తున్నారు. ఈ కార్యక్రమాల సమన్వయ బాధ్యతను భారతీయ జనతా యువమోర్చా (బీజేవైఎం)కు అప్పగించారు. అలాగే, రాబోయే ఉత్తరప్రదేశ్, ఉత్తరాఖండ్, పంజాబ్ అసెంబ్లీ ఎన్నికలకు పార్టీని క్షేత్రస్థాయిలో బలోపేతం చేయడంపై కూడా దృష్టి సారించారు. దీనిపై సమీక్షించేందుకు ఆదివారం పార్టీ అధ్యక్షుడు నితిన్ నబిన్.. రాష్ట్రాల బీజేపీ అధ్యక్షులు, సంస్థాగత ప్రధాన కార్యదర్శులు, రాష్ట్రాల ఇన్‌ఛార్జ్‌లతో మరో సమావేశం నిర్వహించనున్నారు.

**'వందేమాతరం'పై బీజేపీ తీర్మానం**

ఇదే సమయంలో, 'వందేమాతరం' గౌరవాన్ని, చారిత్రక వారసత్వాన్ని కాపాడతామంటూ బీజేపీ శనివారం ఒక తీర్మానాన్ని ఆమోదించింది. 1937 నాటి తీర్మానానికి కట్టుబడి, జాతీయ గీతంలోని మొదటి రెండు చరణాలను మాత్రమే ఆలపించాలన్న కాంగ్రెస్ వర్కింగ్ కమిటీ నిర్ణయాన్ని బీజేపీ తీవ్రంగా విమర్శించింది. మతపరమైన ఒత్తిళ్లు, రాజకీయ బుజ్జగింపులు, ఓటు బ్యాంకు రాజకీయాల కోసం వందేమాతరాన్ని కుదించే ప్రయత్నాలను వ్యతిరేకిస్తామని స్పష్టం చేసింది. వందేమాతరం చరిత్ర, ప్రాముఖ్యతపై దేశవ్యాప్తంగా అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తామని ప్రకటించింది.

## సెప్టెంబర్ 1 నుంచి విమానాశ్రయాల్లో కొత్త రూల్..

(మొదటిపేజీ తరువాయి)

అంతర్జాతీయ ప్రయాణికులు ఇమ్మిగ్రేషన్ కౌంటర్ల వద్ద భౌతిక (ఫిజికల్) బోర్డింగ్ పాసులను సమర్పించాల్సిన అవసరం లేదని స్పష్టం చేసింది. నూతన నిబంధనల ప్రకారం, ప్రయాణికులు తమ డిజిటల్ లేదా ఈబోర్డింగ్ పాస్‌లను చూపించి ఇమ్మిగ్రేషన్ క్లియరెన్స్ పొందవచ్చు. ఇప్పటి వరకు అమల్లో ఉన్న బోర్డింగ్ పాస్‌లపై ముద్రలు (స్టాంపింగ్) వేసే పద్ధతికి స్వస్తి పలకనున్నట్లు బ్యూరో ఆఫ్ ఇమ్మిగ్రేషన్ ప్రకటించింది. ఒకవేళ ప్రయాణికుల వద్ద భౌతిక బోర్డింగ్ పాస్‌లు ఉన్నప్పటికీ వాటిని అనుమతిస్తారు, కానీ వాటిపై ఎలాంటి స్టాంపులు వేయరు. దేశవ్యాప్తంగా ఉన్న అన్ని అంతర్జాతీయ విమానాశ్రయాల్లో ఈ మార్పు అమల్లోకి రానుందని ఢిల్లీలోని ఫారెనర్స్ రీజినల్ రిజిస్ట్రేషన్ ఆఫీస్ (ఎఫ్ఆర్ఆర్ఓ) ఒక అంతర్గత నోట్‌లో ధృవీకరించింది. ప్రస్తుత స్టాంపింగ్ విధానం వల్ల ప్రయాణికులు అసౌకర్యానికి గురికావడంతో పాటు, అప్పుడప్పుడు ముద్రలు వేయడంలో పొరపాట్లు జరుగుతున్నాయని బ్యూరో ఆఫ్ ఇమ్మిగ్రేషన్ గుర్తించింది. ఈ ఇబ్బందులను అధిగమించి, ప్రయాణాన్ని మరింత సులభతరం చేసేందుకు ఈ నిర్ణయం తీసుకున్నట్లు అధికారులు వెల్లడించారు. ఈ కొత్త నిబంధనపై విమానాశ్రయ యాజమాన్యాలు, సీఐఎస్ఎఫ్ సిబ్బందికి పూర్తిస్థాయిలో అవగాహన కల్పించాలని బ్యూరో ఆఫ్ ఇమ్మిగ్రేషన్ అన్ని భాగస్వామ్య పక్షాలను ఆదేశించింది. సెప్టెంబర్ 1 నుంచి ఈ ప్రక్రియ ఎటువంటి ఆటంకాలు లేకుండా సజావుగా అమలయ్యేలా చర్యలు తీసుకుంటున్నారు.

## ఒడిశా తీరంలో ప్రమాదం..
## బంగాళాఖాతంలో మునిగిన కార్గో నౌక

(మొదటిపేజీ తరువాయి)

సంభవించింది. ప్రమాద సమయంలో నౌకలో 24 మంది సిబ్బంది ఉన్నట్లు అధికారులు ధ్రువీకరించారు. పారాదీప్ తీరానికి సుమారు 240 నాటికల్ మైళ్ల దూరంలో ఈ ఘటన చోటుచేసుకుంది. సమాచారం అందిన వెంటనే ఇండియన్ కోస్ట్ గార్డ్, భారత నౌకాదళం రంగంలోకి దిగి సహాయక చర్యలు ప్రారంభించాయి. నౌకలోని సిబ్బందిలో ఎక్కువ మంది చైనా జాతీయులను ప్రాథమిక సమాచారం అందుతోంది. సహాయక చర్యల కోసం సమీపంలోని ఇతర నౌకలను కూడా అధికారులు అప్రమత్తం చేశారు. అయితే, ఇప్పటివరకు ఎంతమంది సిబ్బందిని సురక్షితంగా కాపాడారనే విషయంపై స్పష్టత రాలేదని ఓ సీనియర్ ఐపీఎస్ అధికారి వెల్లడించారు. ప్రస్తుతం ఘటనా స్థలంలో సహాయక చర్యలు ముమ్మరంగా కొనసాగుతున్నాయి.

## రాకెట్ల తయారీకి ఇస్రో గుడ్‌బై..
## ప్రైవేట్ రంగానికి కీలక బాధ్యతలు!

భారత అంతరిక్ష పరిశోధనా సంస్థ (ఇస్రో)లో కీలక మార్పులు చోటుచేసుకోనున్నాయి. ఇకపై లాంచ్ వెహికల్స్ తయారీ, సాధారణ శాటిలైట్ల తయారీ వంటి కార్యకలాపాల నుంచి ఇస్రో క్రమంగా తప్పుకోనుంది. ఈ బాధ్యతలను ప్రైవేట్ సంస్థలు, ప్రభుత్వ రంగ సంస్థలకు అప్పగించనుంది. ఇస్రో పరిశోధన, అత్యాధునిక సాంకేతికత అభివృద్ధి, శాస్త్రీయ ప్రయోగాలు, ప్రత్యేక మిషన్లపై మరింత దృష్టి పెట్టనుంది. బిజినెస్ టుడే నిర్వహించిన ఇండియా @ 100 ఎకానమీ సమ్మిట్‌లో ఇన్‌స్పేస్ చైర్మన్ డాక్టర్ పవన్ గోయెంకా ఈ విషయాన్ని వెల్లడించారు. “ఇస్రో ఇకపై ఎలాంటి లాంచ్ వెహికల్స్‌ను తయారు చేయదు. వాటి తయారీని ప్రైవేట్ రంగం లేదా ప్రభుత్వ రంగ సంస్థలు చేపడతాయి” అని ఆయన తెలిపారు. ఈ మార్పు ఇప్పటికే ప్రారంభమైంది. చిన్న ఉపగ్రహాలను ప్రయోగించే స్మాల్ శాటిలైట్ లాంచ్ వెహికల్ (ఎస్ఎస్ఎల్‌వీ) సాంకేతికత, ఉత్పత్తి హక్కులను బిడ్డింగ్ ప్రక్రియ ద్వారా హిందుస్థాన్ ఏరోనాటిక్స్ లిమిటెడ్ (హెచ్ఏఎల్)కు బదిలీ చేశారు. తదుపరి దశలో భారత్ ప్రధాన రాకెట్లైన పీఎస్ఎల్‌వీ (పీఎస్ఎల్‌వీ), ఎల్‌వీఎం3 (ఎల్‌వీఎం3) సాంకేతికత, తయారీ కూడా ప్రైవేట్ రంగానికి బదిలీ చేసే దిశగా చర్యలు సాగుతున్నాయి. అయితే ఈసారి ప్రభుత్వ రంగ సంస్థలకు బదులుగా ప్రైవేట్ పరిశ్రమలకే అవకాశం కల్పించనున్నట్లు గోయెంకా తెలిపారు. ఇకపై ఇస్రో ఒక తయారీ సంస్థగా కాకుండా ప్రధానంగా పరిశోధన, అభివృద్ధి సంస్థగా పనిచేయనుంది. కొత్త సాంకేతికతలు, శాస్త్రీయ మిషన్లు, ప్రత్యేక ఉపగ్రహాలు, అధునాతన అంతరిక్ష మౌలిక వసతుల అభివృద్ధిపై దృష్టి సారించనుంది. ఒక సాంకేతికత అభివృద్ధి చెంది వాణిజ్యపరంగా వినియోగించేందుకు సిద్ధమైన తర్వాత దానిని ప్రైవేట్ సంస్థలకు బదిలీ చేస్తామని గోయెంకా చెప్పారు. ఇప్పటివరకు ఇస్రోకు చెందిన 120 సాంకేతికతలను ప్రైవేట్ రంగానికి బదిలీ చేసినట్లు ఆయన వెల్లడించారు. ప్రభుత్వం నిర్మిస్తున్న కొత్త లాంచ్ సెంటర్ నిర్వహణ బాధ్యతలను కూడా ప్రైవేట్ రంగానికి అప్పగించేందుకు ప్రయత్నాలు జరుగుతున్నాయి. దీనికి సంబంధించిన ఆపరేటర్‌ను వచ్చే నాలుగు లేదా ఐదు నెలల్లో ఖరారు చేసే అవకాశం ఉందని గోయెంకా తెలిపారు. భారత అంతరిక్ష ఆర్థిక వ్యవస్థను ప్రస్తుతం ఉన్న సుమారు 8 బిలియన్ డాలర్ల నుంచి 2033 నాటికి 44 బిలియన్ డాలర్లకు పెంచాలని ప్రభుత్వం లక్ష్యంగా పెట్టుకుంది. ఈ లక్ష్యాన్ని సాధించాలంటే ప్రభుత్వ డిమాండ్, అంతరిక్ష సాంకేతికతను ఇతర రంగాల్లో విస్తృతంగా వినియోగించడం, అంతర్జాతీయ మార్కెట్లలో భారత సంస్థల విస్తరణ కీలకమని గోయెంకా చెప్పారు. ప్రభుత్వం ప్రధాన కస్టమర్‌గా వ్యవహరించాల్సిన అవసరం ఉందన్నారు. రక్షణ శాఖ ఇప్పటికే ప్రైవేట్ సంస్థలకు 31 ఉపగ్రహాల తయారీకి ఆర్డర్ ఇచ్చిందని, ఇదే విస్తృత కార్యక్రమంలో భాగంగా మరో 21 ఉపగ్రహాలను ఇస్రో తయారు చేయనుందని తెలిపారు.

## నైరుతి పవనాల్లో తీవ్ర అసమానతలు..
## ఏపీలో 40 శాతం వర్షపాతం లోటు

దేశవ్యాప్తంగా నైరుతి రుతుపవనాలు బలహీనంగా కొనసాగుతున్నాయి. ఆగస్టు 21 నాటికి దేశంలో వర్షపాతం 13 శాతం లోటుతో నమోదైంది. భారత వాతావరణ శాఖ (ఐఎండీ) వెల్లడించిన గణాంకాల ప్రకారం, జూన్ 4 నుంచి ఇప్పటివరకు దీర్ఘకాలిక సగటు 619 మిల్లీమీటర్లకు గాను కేవలం 537.6 మిల్లీమీటర్ల వర్షపాతం మాత్రమే కురిసింది. అయితే, ఈ జాతీయ సగటుకు, క్షేత్రస్థాయి వాస్తవాలకు మధ్య తీవ్ర వ్యత్యాసం కనిపిస్తోంది. ముఖ్యంగా ఆంధ్రప్రదేశ్‌లో వర్షాభావ పరిస్థితులు తీవ్రంగా ఉన్నాయి. పలు రాష్ట్రాలు భారీ వర్షపాతం లోటుతో సతమతమవుతున్నాయి. హరియాణాలో 45 శాతం, బిహార్, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాల్లో 40 శాతం చొప్పున వర్షపాతం తక్కువగా నమోదైంది. పంజాబ్‌లో 32 శాతం, కర్ణాటకలో 25 శాతం లోటు కొనసాగుతోంది. దీనికి పూర్తి విరుద్ధంగా, ఒడిశాలో 25 శాతం అధిక వర్షపాతం నమోదు కాగా, జమ్మూకశ్మీర్‌లో 6 శాతం అధికంగా వర్షాలు కురిశాయి. వాతావరణ వ్యవస్థలు పదేపదే మధ్య, తూర్పు భారతదేశంలో కేంద్రీకృతం కావడంతో ఉత్తర, వాయవ్య, దక్షిణ ప్రాంతాలు పొడిగా మిగిలిపోతున్నాయి. జూన్‌లో బలహీనంగా ప్రారంభమైన రుతుపవనాలు, జులైలో కాస్త మెరుగుపడినా, ఆగస్టులో లోటు మళ్లీ 11 నుంచి 13 శాతం వద్ద స్థిరపడింది. ప్రభుత్వం గుర్తించిన 262 వర్షాభావ ప్రభావిత జిల్లాల్లో దాదాపు సగం జిల్లాల్లో ఇప్పటికీ లోటు వర్షపాతమే నమోదవుతోంది. ఇది వర్షాధార వ్యవసాయంపై తీవ్ర ఆందోళనలకు కారణమవుతోంది. రానున్న రోజుల్లో మధ్య, తూర్పు, ఉత్తర భారతదేశంలోని కొన్ని ప్రాంతాల్లో మరోసారి వర్షాలు కురిసే అవకాశం ఉందని వాతావరణ నిపుణులు అంచనా వేస్తున్నారు.

## జెలెన్‌స్కీ సొంత నగరంపైనే రష్యా డ్రోన్ల వర్షం.. 16 మంది

- **ఉక్రెయిన్‌లోని క్రివీ రిహ్ నగరంపై రష్యా డ్రోన్ల దాడి**
- **షాపింగ్ సెంటర్‌ను లక్ష్యంగా చేసుకున్న రష్యా**
- **130 మందికి పైగా గాయాలు.. వారిలో 22 మంది చిన్నారులు**
- **ఇది అత్యంత నీచమైన దాడి అని ఖండించిన అధ్యక్షుడు జెలెన్‌స్కీ**







ఉక్రెయిన్‌పై రష్యా మరోసారి భీకర దాడికి పాల్పడింది. మధ్య ఉక్రెయిన్‌లోని క్రివీ రిహ్ నగరంలో రద్దీగా ఉండే ఓ షాపింగ్ సెంటర్‌పై నిన్న (శుక్రవారం) డ్రోన్లతో విరుచుకుపడింది. ఈ ఘటనలో కనీసం 16 మంది పౌరులు ప్రాణాలు కోల్పోగా, 130 మందికి పైగా తీవ్రంగా గాయపడ్డారు. ఈ దాడితో షాపింగ్ మాల్‌లో భారీ అగ్నిప్రమాదం సంభవించింది. క్షతగాత్రులలో 22 మంది చిన్నారులు ఉన్నారని, వారిలో ఐదుగురు సహా మొత్తం 29 మంది పరిస్థితి విషమంగా ఉందని ప్రాంతీయ గవర్నర్ ఒలెక్సాండర్ హంజా తెలిపారు. వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన సహాయక బృందాలు శిథిలాల కింద గాలింపు చర్యలు కొనసాగిస్తున్నాయి. ఇంకా కొంతమంది ఆచూకీ లభించలేదని అధికారులు వెల్లడించారు. ఈ దాడిని ఉక్రెయిన్ అధ్యక్షుడు వొలొదిమిర్ జెలెన్‌స్కీ తీవ్రంగా ఖండించారు. తన సొంత నగరమైన క్రివీ రిహ్‌పై జరిగిన ఈ దాడిని 'అత్యంత నీచమైన, కిరాతకమైన చర్య'గా అభివర్ణించారు. రష్యా రెండు దశల్లో దాడి చేసిందని, మొదటి డ్రోన్ దాడి జరిగిన 30 నిమిషాల తర్వాత సహాయక చర్యలకు వస్తున్న సిబ్బందిని లక్ష్యంగా చేసుకుని రెండో డ్రోన్‌తో దాడి చేశారని ఆయన ఆరోపించారు. ఇది ఉగ్రవాద చర్యేనని, దీనికి తగిన ప్రతిస్పందన ఉంటుందని హెచ్చరించారు. ఈ దాడిని 'ఉద్దేశపూర్వక ఉగ్రవాదం'గా ఐరోపా సమాఖ్య విదేశాంగ విధాన చీఫ్ కాజా కల్లాస్ అభివర్ణించారు. రష్యాపై మరిన్ని ఆంక్షలు విధించే యోచనలో ఉన్నట్లు ఆమె తెలిపారు. డ్రోన్లు చాలా తక్కువ ఎత్తులో ప్రయాణించినట్లు స్థానిక అధికారులు పేర్కొన్నారు. ఇదే రోజు ఉక్రెయిన్‌లోని ఇతర ప్రాంతాల్లోనూ రష్యా జరిపిన దాడుల్లో పలువురు ప్రాణాలు కోల్పోయారు.

## బిట్‌కాయిన్ దూకుడు..
## 80 వేల డాలర్లకు చేరువలో!

క్రిప్టో కరెన్సీ బిట్‌కాయిన్ భారీగా పుంజుకుంది. శనివారం ఉదయం 9.10 గంటలకు 78,588 డాలర్ల వద్ద ట్రేడైంది. గత 24 గంటల్లో గరిష్ఠంగా 4.8 శాతం పెరిగింది. గత వారం రోజుల్లో 24.5 శాతం లాభపడింది. 2023 మార్చి తర్వాత ఇదే అత్యంత బలమైన వారపు ర్యాలీగా నిలిచింది. అమెరికా ట్రెజరీ దీర్ఘకాలిక బాండ్ల బైబ్యాక్‌లను రెట్టింపు చేయనున్నట్లు ప్రకటించడం బిట్‌కాయిన్ జోరుకు ప్రధాన కారణాల్లో ఒకటిగా మార్కెట్ విశ్లేషకులు చెబుతున్నారు. ఈ ప్రకటనతో దీర్ఘకాలిక బాండ్ రాబడులు తగ్గాయి. మార్కెట్లలో రిస్క్ తీసుకునే ఆసక్తి పెరిగింది. బిట్‌కాయిన్ ధర పెరగడంతో పతనాన్ని అంచనా వేసి తీసుకున్న భారీ షార్ట్ పొజిషన్లు లిక్విడేట్ అయ్యాయి. దీంతో క్రిప్టో ధర మరింత వేగంగా పెరిగింది. మరోవైపు బంగారం ధర కూడా మే తర్వాత గరిష్ఠ స్థాయికి చేరింది. అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ క్రిప్టో సంస్థల ప్రతినిధులతో సమావేశం కావడం కూడా మార్కెట్‌కు సానుకూల సంకేతంగా మారింది. అమెరికాలో నమోదైన స్పాట్ బిట్‌కాయిన్ ఈటీఎఫ్‌ల్లోకి సంస్థాగత పెట్టుబడులు మళ్లీ పెరిగాయి. 13 ఈటీఎఫ్‌ల్లోకి ఈ వారం ఇప్పటివరకు బిలియన్ డాలర్లకు పైగా నిధులు వచ్చాయి. 2025 అక్టోబర్‌లో బిట్‌కాయిన్ దాదాపు 1,26,000 డాలర్ల గరిష్ఠాన్ని తాకింది. ఆ తర్వాత భారీ పతనం నమోదైంది.

# చిరంజీవి స్ఫూర్తితో సేవా దృక్పథాన్ని అలవర్చుకోవాలి

* **సేవా కార్యక్రమాలతో ఘనంగా చిరంజీవి జన్మదిన వేడుకలు**



గరిడేపల్లి, ప్రజాస్ఫూర్తి : మెగాస్టార్ చిరంజీవి స్ఫూర్తితో ప్రతి ఒక్కరూ సేవా దృక్పథాన్ని అలవర్చుకోవాలని చిరంజీవి సేవా సమితి మండల అధ్యక్షుడు కొండ సైదులు గౌడ్, గౌరవ అధ్యక్షుడు తోడేటి వెంకటేశ్వర్లు సూచించారు. శనివారం చిరంజీవి జన్మదినాన్ని పురస్కరించుకుని గరిడేపల్లి మండలంలోని అబ్బిరెడ్డిగూడెం ప్రాథమిక పాఠశాలలో చిరంజీవి అభిమాన సంఘం ఉపాధ్యక్షుడు గోలి హుస్సేన్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమానికి వారు ముఖ్య అతిథులుగా పాల్గొని విద్యార్థులకు నోటు పుస్తకాలు, పెన్నులు, పలకలు, ఇతర విద్యా సామగ్రిని పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. సినిమా రంగంతో పాటు ప్రజా సేవ లోనూ చిరంజీవి తనదైన ముద్ర వేశారని అన్నారు. సేవా రంగంలోనూ ముందుండి ప్రజలకు అనేక సేవా కార్యక్రమాలు నిర్వహించారని తెలిపారు. ప్రస్తుతం సమాజంలో జరుగుతున్న కొన్ని పరిణామాలు బాధ కలిగిస్తున్నాయని, విద్యార్థులు చెడు అలవాట్లకు బానిసలు కాకుండా మంచి అలవాట్లను అలవర్చుకుని ఉన్నత లక్ష్యాల వైపు ముందుకు సాగాలని సూచించారు. ఉపాధ్యాయులు విద్యాబుద్ధులతో పాటు విద్యార్థులకు క్రమశిక్షణ, నైతిక విలువలను బోధించాలని కోరారు. చిరంజీవి ఆశయాలకు అనుగుణంగా భవిష్యత్తులోనూ మరిన్ని సేవా కార్యక్రమాలు కొనసాగిస్తామని తెలిపారు. కార్యక్రమంలో, గ్రామ సర్పంచ్ ఎడవల్లి కమలమ్మ, ఉపేందర్ రెడ్డి, హుస్సేన్, దవాజీ, కిషోర్, రాము, సైదులు, జానీ పాషా, నవీన్ రెడ్డి, ఉపేందర్ రెడ్డి దస్తగిరి, ఉపాధ్యాయులు సైదిరెడ్డి, శ్రీనివాస్, రవీందర్ విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# వర్షాభావం నేపథ్యంలో పంటల సంరక్షణకు రైతులు సిద్ధం కావాలి

జనగామ, ప్రజాస్ఫూర్తి : ఎల్‌నినో ప్రభా వంతో ఏర్పడుతున్న పొడి వాతావరణ పరిస్థితుల నేపథ్యంలో రైతులు పంటల యాజమాన్యంలో అప్రమత్తంగా ఉండా లని తెలంగాణ రైతు విజ్ఞాన కేంద్రం, కో ఆర్డినేటర్ డా.వి.రమ్య సూచించారు.జి ల్లా లో ఇప్పటివరకు 247.4 మిల్లీమీట ర్ల వర్షపాతం నమోదైందని,ఇది సాధార ణం కంటే 43.2 శాతం తక్కువగా ఉం దన్నారు. వరి పంటలో తేమ సంరక్షణ తో పాటు సకాలంలో నాట్లు పూర్తి చేసు కోవాలని, ఆలస్యమైతే దిగుబడి పై ప్ర భావం పడే అవకాశం ఉందన్నారు.వర్షా ధార మొక్కజొన్న పంటలో నీటి ఎద్దడి సమయంలో అవసరమైతే యూరియా ద్రావణాన్ని పిచికారీ చేయాలని సూచిం చారు. కంది, పెసర, మినుము పంటల్లో అంతరకృషి ద్వారా కలుపు నివారించి భూమిలో తేమను కాపాడుకోవాలని తె లిపారు.చీడపీడలు,తామర పురుగులు , తెల్లదోమ, కత్తెర పురుగు వంటి వాటి నివారణకు వ్యవసాయ శాఖ, శాస్త్ర వే త్తల సూచనల మేరకు సకాలంలో చర్య లు చేపట్టాలని పేర్కొన్నారు. అందుబా టులో ఉన్న నీటి వనరులను పొదుపు గా వినియోగిస్తూ తేమ సంరక్షణ, సమ తుల్య పోషక యాజమాన్యం పాటిస్తే పంటల నష్టాన్ని కొంతవరకు తగ్గించుకో వచ్చని డా.రమ్య తెలిపారు.

# ఉత్తమ ఉపాధ్యాయ పురస్కారాలకు దరఖాస్తుల ఆహ్వానం

జనగామ, ప్రజాస్ఫూర్తి : విద్యార్థుల విద్యాభివృద్ధి,వ్యక్తిత్వ వికాసం, సృజ నాత్మకత, నూతన బోధనా పద్ధతుల వినియోగం, పాఠశాల అభివృద్ధి,సమా జంలో విద్య పట్ల అవగాహన పెంపొం దించడంలో విశిష్ట సేవలు అందిస్తున్న ఉపాధ్యాయులను ప్రోత్సహించేందుకు జిల్లా ఉత్తమ ఉపాధ్యాయ పురస్కారా లు-2026కు అర్హులైన ఉపాధ్యాయుల నుంచి దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు జిల్లా విద్యాశాఖాధికారి తెలిపారు. ప్రాథమిక, ఉన్నత ప్రాథమిక పాఠశాలల ఉపాధ్యాయులు సంబంధిత మండల విద్యాధికారి ధృవీకరణతో,ఉన్నత పాఠ శాలల ఉపాధ్యాయులు సంబంధిత ప్ర ధానోపాధ్యాయుల ధృవీకరణతో దర ఖాస్తులు సమర్పించాలని తెలిపారు. పూర్తి వివరాలు, సంబంధిత ధ్రువపత్రా లతో కూడిన దరఖాస్తులను 25వ తేదీ సాయంత్రం 4గంటలలోపు జిల్లా విద్యా శాఖాధికారి కార్యాలయం లోని గది నం బర్ F27 లో సమర్పించాల్సి ఉంటుం దని పేర్కొన్నారు.నిర్దేశిత గడువు అనం తరం అందే దరఖాస్తులను స్వీకరించ బోమని, అర్హత ప్రమాణాలు, ఎంపిక విధానం ప్రభుత్వ మార్గదర్శకాలు,నిబం ధనల ప్రకారం అమలు చేయబడుతుం దని జిల్లా విద్యాశాఖాధికారి తెలిపారు.

# సెన్సస్ హ్యాండ్ బుక్ తయారీకి సంబంధించి శాఖలవారీగా పూర్తి చేసి పంపాలి

* **జిల్లా అదనపు కలెక్టర్ లు**




ప్రజాస్ఫూర్తి, భైంసా: పూర్తి వివరాలను నిర్దేశిత గడువులోగా సమర్పించాలని జిల్లా అదనపు కలెక్టర్లు బి. వెంకటేశ్వర్లు, కిషోర్ కుమార్ లు అధికారులను ఆదేశించారు. కలెక్టరేట్ లోని సమావేశ మందిరంలో శనివారం సాయంత్రం సెన్సస్ హ్యాండ్ బుక్ రూపకల్పనపై వివిధ శాఖల అధికారులతో వారు సమీక్షా సమావేశం నిర్వహించారు. ప్రణాళిక శాఖ అందించిన ప్రామాణిక నమూనా ప్రకారం క్షేత్రస్థాయిలో అవసరమైన సమాచారాన్ని సేకరించాలని సూచించారు.ఈ సందర్భంగా అదనపు కలెక్టర్లు మాట్లాడుతూ, ప్రచురించే హ్యాండ్ బుక్ జిల్లా అధికారిక రికార్డుగా నిలుస్తుందని, శాఖల వారీగా ఇచ్చే గణాంకాలలోఎలాంటి తప్పులు లేకుండా పూర్తి కచ్చితత్వం ఉండాలని స్పష్టం చేశారు. సమాచార సేకరణ, నమోదు ప్రక్రియను వేగవంతం చేసేందుకు చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. ఈ సమావేశంలో డిప్యూటీ కలెక్టర్ రాకేష్, డిఆర్ఓ రాథోడ్ రమేష్, సిపిఓ గంగారెడ్డి, డీఈవో భోజన్న, ఇతర అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థులు 9వ తరగతి నుంచే ప్రణాళికాబద్ధంగా, పటిష్టంగా సన్నద్ధం కావాలి

* **జిల్లా అదనపు కలెక్టర్ యువరాజ్ మర్మాట్**




కొమురంభీం ఆసిఫాబాద్ జిల్లా,ప్రజా స్ఫూర్తి: పదో తరగతి వార్షిక పరీక్షల్లో అత్యుత్తమ ఫలితాలు సాధించేందుకు విద్యార్థులు 9వ తరగతి నుంచే ప్రణాళికాబద్ధంగా, పటిష్టంగా సన్నద్ధం కావాలని, విద్యా పునాదిని బలోపేతం చేసుకుంటే పదో తరగతిని ఆత్మవిశ్వాసంతో ఎదుర్కొనే అవకాశం ఉంటుందని జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) యువరాజ్ మర్మాట్ పిలుపునిచ్చారు. తిర్యాణి మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాలలో 9వ తరగతి విద్యార్థులు, ఉపాధ్యాయులతో సమావేశమైన ఆయన, విద్యార్థుల ప్రగతి, హాజరు, క్రమశిక్షణ, భవిష్యత్ లక్ష్యాలపై సమీక్షిస్తూ పాఠశాలల్లో విద్యార్థుల సృజనాత్మకత, నాయకత్వ లక్షణాలు, కమ్యూనికేషన్ నైపుణ్యాలు పెంపొందించేలా ప్రత్యేక కార్యక్రమాలు చేపట్టాలని ఉపాధ్యాయులకు సూచించారు; అలాగే విద్యార్థుల సమగ్ర అభివృద్ధి, దాగివున్న ప్రతిభను వెలికితీయడమే ధ్యేయంగా వచ్చిన 'విద్యా ప్లస్' కార్యక్రమాన్ని ప్రతీ ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని, విద్యార్థులపై అనవసర ఒత్తిడి తేకుండా వారి ఆసక్తులను గమనిస్తూ ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు సమన్వయంతో ప్రోత్సహించాలని కోరారు. మరోవైపు, తెలంగాణ రాష్ట్ర క్రీడా శాఖ ప్రత్యేక కార్యదర్శి జయేష్ రంజన్ ఆధ్వర్యంలో నిర్వహించిన వీడియో కాన్ఫరెన్స్‌లో పాల్గొన్న అదనపు కలెక్టర్, ఆరోగ్యకరమైన తెలంగాణ నిర్మాణంలో ప్రతీ ఒక్కరూ భాగస్వాములు కావాలని, నిత్య జీవితంలో యోగా, క్రీడలు, నడక, వ్యాయామం తప్పనిసరి చేసుకుంటూ భౌతిక, శారీరక అక్షరాస్యతను పెంపొందించేలా రూపొందించిన 'ఫిజికల్ లిటరసీ' కార్యక్రమాలను విద్యాశాఖ, ఒలింపిక్ అసోసియేషన్, క్రీడాకారులు మరియు క్రీడా క్లబ్బుల భాగస్వామ్యంతో జిల్లా వ్యాప్తంగా పకడ్బందీగా అమలు చేస్తామని స్పష్టం చేశారు.

# కాంగ్రెస్ పార్టీని క్షేత్రస్థాయిలో బలోపేతం చేయాలి

* **డీసీసీ అధ్యక్షురాలు ఆత్రం సుగుణక్క**



కొమురంభీం ఆసిఫాబాద్ జిల్లా,ప్రజా స్ఫూర్తి: సంఘటన్ శ్రీజన్ అభియాన్ కార్యక్రమంలో భాగంగా రెబ్బెన మండల కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో శనివారం మండల సర్వసభ్య సమావేశం నిర్వహించారు. మండల అధ్యక్షులు కిషన్ గౌడ్ అధ్యక్షతన జరిగిన ఈ సమావేశానికి జిల్లా కాంగ్రెస్ కమిటీ (డీసీసీ) అధ్యక్షురాలు ఆత్రం సుగుణక్క ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా మండల కాంగ్రెస్ కమిటీ ఎన్నికల కోసం నాయకులు, కార్యకర్తల నుంచి దరఖాస్తులను స్వీకరించారు. అనంతరం ఆత్రం సుగుణక్క మాట్లాడుతూ.. పార్టీ నిబంధనలకు లోబడి కమిటీని ఏర్పాటు చేసుకోవాలని, నాయకులు, కార్యకర్తలు సమన్వయంతో పనిచేస్తూ కాంగ్రెస్ పార్టీని క్షేత్రస్థాయిలో మరింత పటిష్టం చేయాలని పిలుపునిచ్చారు. పార్టీ సంస్థాగత నిర్మాణాన్ని బలపరచడంతో పాటు భవిష్యత్తులో పార్టీ కార్యక్రమాలను ప్రజల్లోకి విస్తృతంగా తీసుకెళ్లాలని సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు పల్లె ప్రకాష్ రావు, అధికార ప్రతినిధి దుర్గం రవీందర్, కార్యదర్శి చిరంజీవి గౌడ్, యువజన కాంగ్రెస్ కోఆర్డినేటర్ ఏలగల సాయికుమార్, ఇంద్ర ఫెలోషిప్ కోఆర్డినేటర్ విజయతో పాటు పలువురు సీనియర్ నాయకులు, ప్రజాప్రతినిధులు, మండల స్థాయి కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# రీ–సర్వే డేటా ఎంట్రీలో తప్పులకు తావులేకుండా జాగ్రత్తగా నమోదు చేయాలి

* **జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్**



ప్రజాస్ఫూర్తి, ఖమ్మంజిల్లా : రీ-సర్వే డేటా ఎంట్రీలో తప్పులకు తావు లేకుండా జాగ్రత్తగా నమోదు చేయాలని జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్ తెలిపారు. కూసుమంచి మండలం భగత్‌వీడు గ్రామంలో కొనసాగుతున్న రీ-సర్వే, డేటా ఎంట్రీ ప్రక్రియను జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్ శనివారం పరిశీలించారు. కూసుమంచి తహసీల్దార్ కార్యాలయంలో జరుగుతున్న డేటా ఎంట్రీ ప్రక్రియను పరిశీలించిన కలెక్టర్, సర్వే బృందాలు నమోదు చేస్తున్న వివరాలను క్షేత్రస్థాయి సర్వే వివరాలతో పరిశీలించారు.ఈ సందర్భంగా భగత్‌వీడు గ్రామానికి చెందిన ఎ. వీరభద్రం, కె. శ్రీనివాస రెడ్డి, పసుపులేటి నాగేశ్వరరావు, తదితరుల భూముల సర్వే వివరాలను కలెక్టర్ పరిశీలించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్ మాట్లాడుతూ రీ-సర్వేలో భాగంగా చేపడుతున్న డేటా ఎంట్రీ ప్రక్రియలో సర్వే బృందాలు అత్యంత జాగ్రత్తగా వ్యవహరించాలని సూచించారు. భూ విస్తీర్ణం, హద్దులు, ఇతర వివరాలను ఎలాంటి పొరపాట్లకు తావులేకుండా ఖచ్చితంగా నమోదు చేయాలని ఆదేశించారు. రీ-సర్వే పూర్తయిన అనంతరం భూ వివరాలతో పాటు కోఆర్డినేట్లతో కూడిన మ్యాప్‌ను అందించడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ తెలిపారు. ప్రతి భూమికి సంబంధించిన వివరాలు ఖచ్చితంగా నమోదయ్యేలా సర్వే బృందాలు సమన్వయంతో పనిచేయాలని ఆదేశించారు. సర్వే ప్రక్రియలో క్షేత్రస్థాయిలో గుర్తించిన వివరాలు, డేటా ఎంట్రీలో నమోదు చేసిన వివరాలకు పూర్తి అనుసంధానం ఉండేలా అధికారులు నిరంతరం పర్యవేక్షించాలని కలెక్టర్ సూచించారు.ఈ పర్యటనలో జిల్లా కలెక్టర్ వెంట కూసుమంచి తహసీల్దార్ సైదులు, ఆర్ఐ జ్యోతి , సర్వే అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ఖిల్లా రోప్ వే పనులను వేగవంతం చేసి పూర్తి చేయాలి

* **జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్**



ప్రజాస్ఫూర్తి,ఖమ్మం జిల్లా : ఖిల్లా రోప్ వే నిర్మాణ పనులను వేగవంతం చేసి, నిర్ణీత షెడ్యూల్ ప్రకారం పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్ అన్నారు.శనివారం జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్ ఖిల్లా రోప్ వే నిర్మాణ పనుల పురోగతిని క్షేత్ర స్థాయిలో పరిశీలించారు. ఇప్పటివరకు పూర్తయిన పనులు, జరుగుతున్న నిర్మాణ ప్రక్రియ, పనుల పురోగతి తదితర వివరాలను సంబంధిత అధికారులు, నిర్మాణ సంస్థ ప్రతినిధులను అడిగి తెలుసుకున్నారు. అనంతరం ఖిల్లా పైకి వెళ్లి నిర్మాణ ప్రాంతాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్ మాట్లాడుతూ రోప్ వే నిర్మాణ పనులు ఆశించిన వేగంతో జరగడం లేదని, పనుల్లో వేగం పెంచాలని సూచించారు. నిర్మాణానికి అవసరమైన మెటీరియల్‌ను ముందస్తుగానే పక్కా ప్రణాళికతో సమకూర్చుకోవాలని, మెటీరియల్ కొరత కారణంగా పనులకు ఎలాంటి అంతరాయం కలగకుండా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. పనులు వేగవంతంగా నాణ్యతతో పూర్తయ్యేలా సంబంధిత శాఖల అధికారులు సమన్వయంతో పనిచేయాలని కలెక్టర్ సూచించారు.

* **ఖమ్మం ఖిల్లాపై పర్యాటక ఆకర్షణలు అభివృద్ధి చేయాలి**

ఖమ్మం ఖిల్లాకు మరింత మంది పర్యాటకులను ఆకర్షించేలా ప్రత్యేక పర్యాటక ఆకర్షణ కార్యక్రమాలు, సౌకర్యాలను ప్రణాళికాబద్ధంగా అభివృద్ధి చేయాలని జిల్లా కలెక్టర్ సూచించారు. ఖిల్లాపై స్టార్ గేజింగ్ కోసం టెలిస్కోప్ ఏర్పాటు చేసే అవకాశాలను పరిశీలించాలని, దీనివల్ల సందర్శకులకు ప్రత్యేక అనుభూతి కల్పించడంతో పాటు పర్యాటక ఆకర్షణ మరింత పెరుగుతుందని అన్నారు. పర్యాటకుల సౌకర్యార్థం ఖిల్లాపై ఒక క్యాంటీన్‌ను ఏర్పాటు చేసేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. తద్వారా పర్యాటకులకు అవసరమైన ఆహార, త్రాగునీటి సౌకర్యాలు అందడంతో పాటు ఉపాధి అవకాశాలు కల్పించవచ్చని అన్నారు.పర్యాటకుల వాహనాల పార్కింగ్‌కు అనువైన స్థలాన్ని తహసీల్దార్ క్షేత్రస్థాయిలో పరిశీలించి గుర్తించాలని జిల్లా కలెక్టర్ ఆదేశించారు. ఖిల్లాకు వచ్చే పర్యాటకులకు సౌకర్యవంతంగా ఉండేలా పార్కింగ్ ప్రాంతాన్ని ముందస్తుగా ప్రణాళిక చేసుకోవాలని సూచించారు. ఈ పర్యటనలో జిల్లా కలెక్టర్ వెంట జిల్లా టూరిజం శాఖ అధికారి సుమన్ చక్రవర్తి, ఖమ్మం అర్బన్ మండల తహసీల్దార్ జయచంద్ర, సంబంధిత అధికారులు, ఇంజినీరింగ్ అధికారులు, నిర్మాణ సంస్థ ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

# దర్గపల్లిలో స్మార్ట్ రేషన్ కార్డుల పంపిణీ




సిద్దిపేట, ప్రజాస్ఫూర్తి : దర్గపల్లి గ్రామంలో శనివారం స్మార్ట్ రేషన్ కార్డుల పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ పెంబర్ల శైలజ రమేష్, జి.పి.ఓ రమేష్ గారితో కలిసి లబ్ధిదారులకు స్మార్ట్ రేషన్ కార్డులను పంపిణీ చేశారు.ఈ సందర్భంగా సర్పంచ్ పెంబర్ల శైలజ రమేష్ మాట్లాడుతూ ప్రభుత్వం అందిస్తున్న స్మార్ట్ రేషన్ కార్డుల ద్వారా అర్హులైన పేద కుటుంబాలకు ప్రభుత్వ సంక్షేమ పథకాల ప్రయోజనాలు మరింత సులభంగా అందుతాయని తెలిపారు. అర్హులైన ప్రతి కుటుంబానికి ప్రభుత్వ పథకాలు అందేలా గ్రామపంచాయతీ తరపున పూర్తి సహకారం అందిస్తామని చెప్పారు.ఈ కార్యక్రమంలో రేషన్ డీలర్ ఆనంద్, వార్డు సభ్యులు, యాదయ్య, నరసింహారెడ్డి, అనురాధ శ్రీనివాస్, విజయ నారాయణరెడ్డి, గొడుగు ప్రసాద్, లావణ్య మల్లేశం, రేషన్ కార్డు లబ్ధిదారులు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# బిజెపి సూర్యాపేట జిల్లా ఒబిసి మోర్చా జిల్లా ఉపాధ్యక్షులు గా జనిగల శ్రీనివాస్ గౌడ్



గరిడేపల్లి, ప్రజాస్ఫూర్తి : తెలంగాణ రాష్ట్ర బీజేపీ అధ్యక్షులు నారాపరాజు రామచంద్రరావు ఆధ్వర్యంలో తెలంగాణ రాష్ట్ర బిజెపి ఓబీసీ మోర్చా రాష్ట్ర అధ్యక్షులు గంధమల్ల ఆనంద గౌడ్ ఆదేశాల మేరకు సూర్యాపేట జిల్లా అధ్యక్షులు చల్లా శ్రీలత రెడ్డి సహకారంతో ఓబిసి మోర్చా జిల్లా అధ్యక్షులు కట్టుకోజు నాగేంద్ర చారి ఆధ్వర్యంలో సూర్యాపేట జిల్లా ఓబీసీ మోర్చాజిల్లా ఉపాధ్యక్షులు గా జ నిగల శ్రీనివాస్ గౌడ్ నన్ను నియమించినందుకు వారికీ హృదయ పూర్వక ధన్యవాదములు తెలియజేసినారు వారు నా పై ఇంతటి గురుతాత్వరా బాధ్యత ఇచ్చినందుకు హుజుర్ నగర్ నియోజకవర్గం లో పార్టీ బలపడడానికి శక్తీ వంచన లేకుండ ప్రతీ గ్రామం లో నియోజకవర్గం లోని అన్ని పోలింగ్ భూతులలో బిజెపి కార్యకర్తల ను పార్టీని బలోపేతం చేస్తానని నామీద నమ్మకం తో ఒబిసి మోర్చా జిల్లా ఉపాధ్యక్షులు బాధ్యత ఇచ్చి నా రాష్ట్ర, జిల్లా, మండల నాయకుల కు కృతజ్ఞతలు తెలియచేయుచున్నా ను.

# కంచరాములు 48 గంటల నిరాహార దీక్ష విరమణ




జనగామ, ప్రజాస్ఫూర్తి : మంత్రి కొండా సురేఖ కుమార్తె కొండా సుస్మిత ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి పై చేసిన వ్యాఖ్యల కు నిరసనగా మాజీ కౌన్సిలర్ కంచ రాములు చేపట్టిన 48 గంటల నిరాహా ర దీక్షను డీసీసీ అధ్యక్షురాలు లకావత్ ధనవంతి విరమింపజేశారు. ఈ సంద ర్భంగా ఆమె మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ లో విభేదాలకు తావు లేదని, పార్టీ అధిష్టానం, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో అందరూ కలిసికట్టుగా పనిచేయాలని పిలుపునిచ్చారు. కార్య కర్తల త్యాగాలతో అధికారంలోకి వచ్చి న కాంగ్రెస్ పార్టీని మరింత బలోపేతం చేయడమే లక్ష్యంగా పనిచేయాలని అ న్నారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ లక్ష్మీ నారాయణ, వేముల సత్యనారాయణ రెడ్డి, జాయ మల్లేష్, బీసీ, ఎస్సీ, ఎస్టీ సెల్ జిల్లా అధ్యక్షులు, కాంగ్రెస్ నాయ కులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# భవిష్యత్తు ఎలక్ట్రిక్ బైకులదే



ప్రజాస్ఫూర్తి, సూర్యాపేట: భవిష్యత్తులో ఎలక్ట్రిక్ బైకుల వినియోగం మరింత పెరగనుందని ఎంజీవన్ భూమి ఎలక్ట్రికల్ బైక్ కంపెనీ వ్యవస్థాపకులు రంగారెడ్డి మనోహర్‌రెడ్డి అన్నారు. శనివారం సూర్యాపేట జిల్లా కేంద్రంలోని అమ్మ గార్డెన్ ఎదురుగా ఉన్న ఎంఎన్ఆర్ బ్లాంకెట్ హాల్లో సీఅండ్ఎఫ్ సూర్యాపేట డీలర్ బూర మల్సూర్ గౌడ్ ఆధ్వర్యంలో నిర్వహించిన అవగాహన కార్యక్రమానికి వారు ముఖ్య అతిథులుగా హాజరై మాట్లాడారు. ప్రస్తుతం పెరుగుతున్న ఇంధన ధరలు, కాలుష్య సమస్యలకు ఎలక్ట్రిక్ వాహనాలు మంచి ప్రత్యామ్నాయంగా నిలుస్తాయని పేర్కొన్నారు. ఎలక్ట్రిక్ బైకుల వినియోగంతో ఇంధన ఖర్చులు తగ్గడంతో పాటు పర్యావరణానికి మేలు జరుగుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో వీరారెడ్డి, ప్రవీణ్ రెడ్డి, జనార్దన్, సతీష్ తదితరులు పాల్గొన్నారు.

# టీజీఎంఎస్ బాలికల వసతి గృహాల్లో ఖాళీగా ఉన్న

* **నాన్-టీచింగ్ పోస్టుల భర్తీకి మహిళా అభ్యర్థుల నుంచి దరఖాస్తు లు ఆహ్వానం**

జనగామ, ప్రజాస్ఫూర్తి : జిల్లాలోని తెలంగాణ మోడల్ స్కూల్ బాలికల వసతి గృహాల్లో ఖాళీగా ఉన్న నాన్‌టీచింగ్ పోస్టుల భర్తీకి అర్హులైన మహిళా అభ్యర్థుల నుంచి దరఖాస్తు లు కోరుతున్నట్లు జిల్లా విద్యాశాఖాధి కారి శనివారం తెలిపారు. బచ్చన్నపేట బాలికల వసతి గృహంలో ఒక అసిస్టెం ట్ కుక్ పోస్టు ఖాళీగా ఉందని, 7వ తర గతి ఉత్తీర్ణత అర్హత కలిగిన అభ్యర్థుల కు నెలకు రూ.6,500 వేతనం అందించ నున్నట్లు పేర్కొన్నారు. అలాగే రఘునా థపల్లి బాలికల వసతి గృహంలో ఒక వాచ్ ఉమెన్ పోస్టు ఖాళీగా ఉందని, 10వ తరగతి ఉత్తీర్ణత అర్హత కలిగిన వారికి నెలకు రూ.8,710 వేతనం చెల్లిం చనున్నట్లు తెలిపారు. ఆసక్తి గల మహి ళా అభ్యర్థులు ఆగస్టు 24 నుంచి 27, 2026 వరకు సాయంత్రం 5 గంటల లో పు జనగామ జిల్లా విద్యాశాఖ కార్యాల యంలో తమ దరఖాస్తులను సమర్పిం చాలని సూచించారు.

# జర్నలిస్టు రవితేజపై దాడి.. నిందితుడి అరెస్టులో జాప్యమెందుకు?

*** నిందితుడిని వెంటనే అరెస్టు చేయాలి: డాక్టర్ విశారదన్**



జయశంకర్ భూపాలపల్లి జిల్లా, ప్రజా స్ఫూర్తి: జర్నలిస్టు రవితేజపై హత్యాయత్నానికి పాల్పడినట్లు ఆరోపణలు ఎదుర్కొంటున్న నిందితుడు మధు వంశీరావును వెంటనే అరెస్టు చేసి బాధితుడికి న్యాయం చేయాలని ఎస్సీ, ఎస్టీ, బీసీ జేఏసీ రాష్ట్ర అధ్యక్షుడు డాక్టర్ విశారదన్ డిమాండ్ చేశారు. శనివారం జిల్లా కేంద్రంలోని అంబేద్కర్ సెంటర్‌లో రవితేజకు మద్దతుగా నిర్వహించిన ధర్నాలో ఆయన మాట్లాడారు. కేసు నమోదైనప్పటికీ నిందితుడి అరెస్టులో ఎందుకు జాప్యం చేస్తున్నారని పోలీసులను ప్రశ్నించారు. సాధారణ వ్యక్తులపై కేసులు నమోదైతే వెంటనే స్పందించే పోలీసులు.. జర్నలిస్టుపై జరిగిన తీవ్ర దాడి ఘటనలో మాత్రం చర్యలు తీసుకోవడంలో ఎందుకు ఆలస్యం చేస్తున్నారని నిలదీశారు. నిందితుడి సామాజిక, రాజకీయ పలుకుబడి ఏదైనా చట్టం ముందు అందరూ సమానమేనని స్పష్టం చేశారు. హత్యాయత్నం వంటి తీవ్రమైన ఆరోపణలు ఉన్న కేసులో నిందితుడిని అరెస్టు చేయకుండా కాలయాపన చేయడం అనుమానాలకు తావిస్తోందన్నారు. ఎవరి ఒత్తిళ్లకు పోలీసులు తలొగ్గుతున్నారో ఉన్నతాధికారులు ప్రజలకు సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. కేసును నిష్పక్షపాతంగా దర్యాప్తు చేసి నిందితుడిని వెంటనే అదుపులోకి తీసుకోవాలని కోరారు. జర్నలిస్టుపై దాడిని ఒక్క వ్యక్తిపై జరిగిన దాడిగా చూడరాదని, ఇది ప్రజాస్వామ్యంలో కీలక పాత్ర పోషిస్తున్న మీడియా స్వేచ్ఛపై దాడిగా భావించాల్సి ఉంటుందని అన్నారు. జర్నలిస్టులకు రక్షణ కల్పించడంలో పోలీసులు విఫలమైతే భవిష్యత్తులో ఇలాంటి ఘటనలు పునరావృతమయ్యే ప్రమాదం ఉందని హెచ్చరించారు. రవితేజకు న్యాయం జరిగే వరకు పోరాటం ఆగదని, నిందితుడి అరెస్టు జరిగే వరకు ఆందోళన కొనసాగిస్తామని డాక్టర్ విశారదన్ స్పష్టం చేశారు. అవసరమైతే ఉద్యమాన్ని రాష్ట్రవ్యాప్తంగా ఉధృతం చేస్తామని హెచ్చరించారు. నిందితుడిని వెంటనే అరెస్టు చేయడంతో పాటు బాధితుడికి భద్రత కల్పించాలని పోలీసు ఉన్నతాధికారులను డిమాండ్ చేశారు. కార్యక్రమంలో జేఏసీ నాయకులు, వివిధ సంఘాల ప్రతినిధులు, జర్నలిస్టులు, ప్రజాసంఘాల నాయకులు పాల్గొని రవితేజకు న్యాయం చేయాలని, నిందితుడిని వెంటనే అరెస్టు చేయాలని నినాదాలు చేశారు.

## బ్లూ ఫౌండేషన్ సహకారంతో విద్యార్థులకు సైకిల్ పంపిణీ




మహబూబాబాద్, (ప్రజాస్ఫూర్తి): ఎంపీపీఎస్ కొమ్ముగూడెం పాఠశాల ఆవరణలో పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు వి.శివ లక్ష్మి అధ్యక్షతన సైకిళ్ల పంపిణీ కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి కాంప్లెక్స్ హెడ్మాస్టర్ పూజారి వీరయ్య మాట్లాడుతూ మారుమూల ప్రాంతం అయిన కొమ్ముగూడెం నుంచి మూడు కిలోమీటర్ల దూరంలో నడుచుకుంటూ యుపిఎస్ బ్రాహ్మణపల్లి పాఠశాలకు వెళుతున్న నలుగురు బాలికలకు పీపుల్ హెల్పింగ్ చిల్డ్రన్ బ్లూ ఫౌండేషన్ వారి సహకారంతో సైకిళ్ళు పంపిణీ చేయడం అభినందనీయమని, బాలికల విద్య ద్వారానే దేశ అభివృద్ధి చెందుతుందని ఏ ఒక్క బాలిక కూడా చదువుకు దూరం కాకూడదని అన్నారు. ఈ కార్యక్రమంలో బ్లూ ఫౌండేషన్ వ్యవస్థాపకులు క్రాంతి కిరణ్, క్రాంతి కిషోర్ ఆ సంస్థ సభ్యులు చుంచు శ్రీశైలం, చుక్కల మధు, వీరవెల్లి రవి, శ్రీను గ్రామ పెద్దలు మాలోత్ మంగీలాల్ ఉపసర్పంచ్ బానోత్ వెంకన్న, భీష్మా నాయక్, ఉపాధ్యాయులు రాచకొండ ఉపేందర్, సోమరవి, మధుసూదన్, రజిత గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## నాటుసారా స్థావరాలపై విస్తృత దాడులు



మహబూబాబాద్, ప్రజాస్ఫూర్తి: వరంగల్ ఎన్ఫోర్స్‌మెంట్ అసిస్టెంట్ కమిషనర్ నవీన్ కుమార్ ఆధ్వర్యంలో మహబూబాబాద్ ఎక్సైజ్ స్టేషన్ పరిధిలో డోర్నకల్ మండలంలోని ముల్కాలపల్లి, తోడేళ్లగూడెం, టికులతండా, బూరుగుపాడు, తెల్లబండతండా గ్రామాలలో కురవి మండలంలోని జగ్గతండా గ్రామంలో మహబూబాబాద్ ఎక్సైజ్ స్టేషన్, డిటిఎఫ్ డోర్నకల్ పోలీస్ ఎన్ఫోర్స్‌మెంట్, టీంలు సంయుక్తంగా దాడులు నిర్వహించడం జరిగింది. దాడుల్లో (07) గురు ముద్దాయిలపై కేసు నమోదు చేసి, (21) లీటర్ల నాటుసారా, స్వాధీనం చేసుకొని (900) బెల్లం, పానకం ధ్వంసం చేయడం జరిగింది. తర్వాత వారిని సంబంధిత తహసీల్దారు డోర్నకల్ ముందు బైండ్ ఓవర్ చేయడం జరిగింది. ముద్దాయిల వివరాలు, వసంత, తిరుపతమ్మ, తులసి, విజయ, దుర్గా భవాని, ముల్కాలపల్లె, రామకృష్ణ, మధుకర్, తోడేళ్లగూడెం. ఇట్టి దాడులలో ఎక్సైజ్ సిఐ చిరంజీవి, నాగయ్య, నీరజ, చంద్రశేఖర్, అశోక్ కుమార్, డోర్నకల్ పోలీస్ ఎస్ ఐ రియాజ్ పాషా, ఎక్సైజ్ ఎస్సై లు కిరీటి, ట్రైనీ ఎ ఈ ఎస్ నీలోఫర్ అజ్మీ, హెడ్ కానిస్టేబుల్ బుచ్చయ్య, లలిత రాణి, కానిస్టేబుల్ లు, హరీష్, జాన్ పాషా, నాగరాజు, లాలు ఇతర సిబ్బంది పాల్గొన్నారు.

## జనగామలో పట్టపగలే చైన్ స్నాచింగ్



జనగామ, ప్రజాస్ఫూర్తి : పట్టణంలోని ఎస్‌బీఐ చౌరస్తాలో పట్టపగలే చైన్ స్నాచింగ్ ఘటన చోటుచేసుకుంది. ఓ మహిళ మెడలోని బంగారు గొలుసును గుర్తు తెలియని ఇద్దరు దుండగులు అపహరించారు. వివరాల్లోకి వెళితే, ఎస్‌బీఐ చౌరస్తా పరిసర ప్రాంతంలో మహిళ వెళ్తుండగా ద్విచక్రవాహనంపై వచ్చిన ఇద్దరు గుర్తు తెలియని దుండ గులు ఆమె మెడలోని బంగారు గొలు సును లాక్కొని పరారైనట్లు సమాచా రం. బాధితురాలి ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. ఘటనపై పోలీసులు పరిసర ప్రాంతాల్లోని సీసీ కెమెరాల దృశ్యాలను పరిశీలిస్తూ నిందితుల కోసం గాలిస్తు న్నారు. పట్టణంలోని ప్రధాన కూడలిలో పట్టపగలే చైన్ స్నాచింగ్ జరగడం స్థాని కుల్లో ఆందోళన కలిగిస్తోంది.

## ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాలను పరిశీలించిన ముధోల్ మాజీ ఎమ్మెల్యే



ప్రజాస్ఫూర్తి, భైంసా: నిర్మల్ జిల్లా కుబీర్ మండలంలోని బెల్గాం తండా గ్రామంలో ఇందిరమ్మ ఇంటి నిర్మాణ పనులను మాజీ ఎమ్మెల్యే గాడ్డి గారి విఠల్ రెడ్డి పరిశీలించారు. ఈ సందర్భంగా మాజీ శాసనసభ్యులు మాట్లాడుతూ మన తెలంగాణ రాష్ట్ర ప్రజా ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం పనులను చేపడుతుందని పేదోడి సొంతింటి కలను నిజం చేయడమే మన ప్రజా ప్రభుత్వం యొక్క ముఖ్య లక్ష్యం అని అన్నారు. మాజీ శాసనసభ్యులు వెంట ఏఎం సి చైర్మన్ గోనెలు కళ్యాణ్, మాజీ జడ్పిటిసి శంకర్ చౌవన్, సర్పంచులు గోకుల్ రాజు, మారుతీ, మాజీ పిఎస్ చైర్మన్ రాములు, సర్పంచ్ విజయ్, ఆనంద్ బాల ఆనంద్, బక్కన్న, మంగళి సాయి, నాయక్ సీతారాం, బాపూరావు నాయక్, జాదవ్ మోతిలాల్, లాలూ కరోబరి, ఎర్రన్న, గణపతి, భూరాజి, తదితరులు ఉన్నారు

## రూపారెడ్డి కుటుంబాన్ని పరామర్శించిన ట్రస్మా సభ్యులు



(హైదరాబాద్, ప్రజాస్ఫూర్తి) : విద్యార్థి చేతిలో దారుణంగా హత్య గురైన రూపా రెడ్డి కుటుంబాన్ని తెలంగాణ గుర్తింపు పొందిన ప్రైవేటు పాఠశాల యాజమాన్యాల సంఘం (ట్రస్మా) ప్రతినిధులు పరామర్శించారు. తురక యంజాల్ లోని తన ఇంటి వద్ద ఏర్పాటు చేసిన ఆమె చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ట్రస్మా రాష్ట్ర అధ్యక్షులు ఎస్ ఎన్ రెడ్డి మాట్లాడుతూ ఓ ప్రధానోపాధ్యాయురాలు విద్యార్థుల దాడిలో మృతి చెందడం విచారకరమన్నారు. విద్యార్థులను సన్మార్గంలో నడిపించడంలో ప్రస్తుత సమాజంలోని అందరూ విఫలమయ్యారని ఆవేదన వ్యక్తం చేశారు. క్రమశిక్షణ నేర్పించడంలో అటు తల్లిదండ్రులు పిల్లల్ని పట్టించుకోకపోవడం వల్లనే వారు చెడు మార్గాల్లో ప్రయాణిస్తున్నారని ఆందోళన చెందారు. ప్రస్తుతం ఉన్న సోషల్ మీడియా ప్రభావం వల్ల విద్యార్థుల్లో పెడ ధోరణులు, విపరీత ధోరణులు రోజుకు పెరిగిపోతున్నాయని అభిప్రాయపడ్డారు. తల్లిదండ్రులు ఉపాధ్యాయులకు సహకరించినట్లయితే పిల్లల్ని చిన్నతనం నుంచే సన్మార్గంలో నడిపించే అవకాశం ఉంటుందని తెలిపారు. కానీ తల్లిదండ్రుల అతి గారాభం వల్ల అది సాధ్యపడటం లేదన్నారు. గంజాయి మత్తు పదార్థాల నివారించడంలో ప్రభుత్వ యంత్రాంగం పటిష్టంగా పనిచేయాల్సిన అవసరం ఉందన్నారు. ప్రస్తుత రోజుల్లో గంజాయి డ్రగ్స్ విచ్చలవిడిగా మార్కెట్లో దొరుకుతుందని వాటికి బానిసై పిల్లలు పాడవుతున్నారని ఆవేదన చెందారు. కార్యక్రమం లో ట్రస్మా రాష్ట్ర కోశాధికారి కె.శ్రీకాంత్ రెడ్డి, నాయకులు రాణి, వి.సుదర్శన్ రెడ్డి, రామకృష్ణ లతో పాటు కొండా మల్లేపల్లి ట్రస్మా సభ్యులు, నల్గొండ ట్రస్మా సభ్యులు పాల్గొన్నారు.

## విద్యాభివృద్ధే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యం

*** ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు**



జయశంకర్ భూపాలపల్లి జిల్లా, ప్రజా స్ఫూర్తి : ప్రభుత్వ విద్యాసంస్థలను బలోపేతం చేసి విద్యార్థులకు మెరుగైన సౌకర్యాలు కల్పించడమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యమని భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు అన్నారు. జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో శనివారం విద్యార్థులకు బ్యాగులు, పుస్తకాలు, బూట్ల పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. ముఖ్య అతిథిగా హాజరైన ఎమ్మెల్యే విద్యార్థులకు వాటిని అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలు, కళాశాలల్లో మౌలిక సదుపాయాల కల్పనకు ప్రభుత్వం ప్రత్యేక ప్రాధాన్యం ఇస్తోందన్నారు. పేద, మధ్యతరగతి కుటుంబాల విద్యార్థులకు ఈ కార్యక్రమాలు ఎంతో ఉపయోగకరమని తెలిపారు. ప్రభుత్వ విద్యాసంస్థలను ప్రైవేట్ విద్యాసంస్థలకు దీటుగా అభివృద్ధి చేసేందుకు ప్రభుత్వం కృషి చేస్తోందన్నారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్, అధ్యాపకులు, మున్సిపల్ చైర్మన్ బుర్ర కొమురయ్య గౌడ్, వైస్ చైర్మన్ అంబాల శ్రీనివాస్, స్థానిక ప్రజా ప్రతినిధులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## ఎయిడ్స్ రహిత సమాజమే లక్ష్యం: కలెక్టర్ రాజర్షిషా




ఆదిలాబాద్ జిల్లా, ప్రజాస్ఫూర్తి : ఎయిడ్స్ నిర్మూలనకు సమాజంలో విస్తృత అవగాహన కల్పించడంతో పాటు, ముందస్తు పరీక్షలు, సకాలంలో చికిత్స అందించడమే లక్ష్యంగా అధికారులు సమన్వయంతో పనిచేయాలని జిల్లా కలెక్టర్ రాజర్షిషా పిలుపునిచ్చారు. జిల్లా వైద్య ఆరోగ్య శాఖ, జిల్లా ఎయిడ్స్ నియంత్రణ విభాగం ఆధ్వర్యంలో చేపట్టిన 'ఇంటెన్సిఫైడ్ ఐఈసీ క్యాంపెయిన్ 2026'లో భాగంగా శనివారం స్థానిక స్టేడియం వద్ద నిర్వహించిన బైక్ ర్యాలీని జిల్లా కలెక్టర్ ముఖ్య అతిథిగా హాజరై జెండా ఊపి ప్రారంభించారు. ముందుగా జాతీయ, రాష్ట్ర ఎయిడ్స్ నియంత్రణ సంస్థ ల యొక్క క్యూఆర్ కోడ్ అవగాహన సంబంధించిన పోస్టర్ ను కలెక్టర్ ఆవిష్కరించి, ఎయిడ్స్ నివారణపై ప్రతిజ్ఞ చేశారు. అనంతరం బైక్ అవగాహన ర్యాలీని జెండా ఊపి ప్రారంభించి పాల్గొన్నారు. ఈ బైక్ ర్యాలీ కలెక్టర్ చౌక్, ఎన్టీఆర్ చౌక్, మీదుగా అవగాహన కల్పిస్తూ తిరిగి ఇందిరా ప్రియదర్శిని స్టేడియం వరకు చేరుకుంది. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, ఆగస్టు 12 నుంచి అక్టోబర్ 12 వరకు రెండు నెలల పాటు జిల్లా వ్యాప్తంగా 'ఎయిడ్స్ సురక్ష మాస్ క్యాంపెయిన్' ద్వారా విస్తృత అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు వెల్లడించారు. స్క్రీనింగ్ పరీక్షలను కేవలం రిమ్స్, ఉట్నూర్, బోథ్ ప్రధాన ఆసుపత్రులకే పరిమితం చేయకుండా అన్ని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లోనూ లక్ష్యాలకు అనుగుణంగా నిర్వహించాలని ఆదేశించారు. ప్రజలు 1097 హెల్ప్‌లైన్ నంబర్, క్యూఆర్ కోడ్ సేవలనుఉపయోగించుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డా.సాధన, డివైఎస్‌ఓ దయానంద్ రెడ్డి, స్వచ్ఛంద సంస్థ ప్రతినిధులు నాగరాజు, ఐసీటీసీ కౌన్సెలర్లు, పీహెచ్‌సీల వైద్యులు, వైద్య సిబ్బంది, యువత, తదితరులు పాల్గొన్నారు.

## కామ్రేడ్ కామళ్ళ నవీన్ మృతి కార్మికోద్యమానికి తీరని లోటు



గరిడేపల్లి ,ప్రజాస్ఫూర్తి :భారత కార్మిక సంఘాల సమాఖ్య (ఐఎఫ్ టి యు) సూర్యాపేట జిల్లా అధ్యక్షులు, సిపిఐ(ఎం.ఎల్) న్యూడెమోక్రసీ జిల్లా కమిటీ సభ్యులు కామ్రేడ్ కామల్ల నవీన్ తీవ్ర అనారోగ్యానికి గురై ఈరోజు హుజూర్ నగర్ హాస్పిటల్ కి తీసుకెళ్తుండగా మృతి చెందాడు. ముఖ్యంగా ఐఎఫ్ టి యు సూర్యపేట జిల్లా అధ్యక్షుడిగా లిఫ్ట్ వర్కర్స్, భవన నిర్మాణ కార్మికులు, హమాలీ కార్మికులు, కేజీబీవీ నాన్ టీచింగ్ వర్కర్స్, మోడల్ స్కూల్ హాస్టల్ వర్కర్స్, గ్రామపంచాయతీ వర్కర్స్, స్కావెంజర్స్ సమస్యలపై ఈ విధంగా అనేక కార్మికుల సమస్యలపై నిరంతరం ఉద్యమాలు నిర్వహిస్తూ వారి సమస్యల పరిష్కారం కోసం ఐక్యం చేస్తూ పోరాటాలను నిర్వహించారు. ఆయన మృతికి ఐఎఫ్ టి యు సూర్యపేట జిల్లా కమిటీ, సిపిఐ (ఎంఎల్) న్యూడెమోక్రసీ జిల్లా కమిటీలు విప్లవ జోహార్లు , ఆయన కుటుంబానికి ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు.

## జాతీయ లోక్ అదాలత్‌లో పెద్ద ఎత్తున కేసుల పరిష్కారానికి కృషి చేయాలి

*** న్యాయవాదులు, ఇన్సూరెన్స్ కంపెనీల మేనేజర్లతో జిల్లా ప్రధాన న్యాయమూర్తి సమావేశం**



జయశంకర్ భూపాలపల్లి జిల్లా, ప్రజా స్ఫూర్తి: సెప్టెంబర్ 12న నిర్వహించనున్న జాతీయ లోక్ అదాలత్‌లో పెద్ద ఎత్తున కేసులను పరిష్కరించేలా కృషి చేయాలని జిల్లా ప్రధాన న్యాయమూర్తి, జిల్లా న్యాయ సేవాధికార సంస్థ చైర్‌పర్సన్ జె. జీవన్‌కుమార్ సూచించారు. శనివారం న్యాయవాదులు, వివిధ ఇన్సూరెన్స్ కంపెనీల మేనేజర్లు, స్టాండింగ్ కౌన్సెల్స్‌తో ఆయన సమావేశం నిర్వహించారు. రాజీకి అనుకూలమైన సివిల్, క్రిమినల్, మోటార్ వాహన ప్రమాదాలు, కుటుంబ వివాదాలు, చెక్‌బౌన్స్ తదితర కేసులను జాతీయ లోక్ అదాలత్ ద్వారా పరిష్కరించుకోవచ్చని తెలిపారు. కేసుల పరిష్కారానికి న్యాయవాదులు, ఇన్సూరెన్స్ కంపెనీల ప్రతినిధులు తమవంతు సహకారం అందించాలని సూచించారు. లోక్ అదాలత్ ద్వారా ఇరుపక్షాలకు సమయం, ఖర్చు ఆదా కావడంతో పాటు త్వరితగతిన న్యాయం లభిస్తుందని పేర్కొన్నారు. కార్యక్రమంలో గవర్నమెంట్ ప్లీడర్ బోట్ల సుధాకర్, బార్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి ఏ. రాములు, పబ్లిక్ ప్రాసిక్యూటర్ ఏదులాపురం శ్రీనివాస్, చీఫ్ లీగల్ ఎయిడ్ డిఫెన్స్ కౌన్సెల్ పుప్పాల శ్రీనివాస్, డిప్యూటీ చీఫ్ లీగల్ ఎయిడ్ డిఫెన్స్ కౌన్సెల్ కే. అక్షయ, అసిస్టెంట్ గవర్నమెంట్ ప్లీడర్ ఇందారపు శివకుమార్, న్యాయవాదులు సంగెం రవీందర్, మొహినుద్దీన్, వివిధ ఇన్సూరెన్స్ కంపెనీల స్టాండింగ్ కౌన్సెల్స్, మేనేజర్లు పాల్గొన్నారు.

## సహాయం చేయడం ఓ బాధ్యతగా అలవాటు చేసుకోవాలి

**: ఎంఈఓ నీరజ**



ప్రజాస్ఫూర్తి, భద్రాద్రి కొత్తగూడెం: ప్రతి ఒక్కరు సహాయం చేయడం ఓ బాధ్యతగా అలవాటు చేసుకోవాలని చుంచుపల్లి మండల విద్యాశాఖాధికారిణి నీరజ అన్నారు. అంబేద్కర్ నగర్, ములుగుగూడెం పాఠశాలల విద్యార్థులకు దాతలు ఎస్.కె.అబ్దుల్ బాషిత్, గౌరీ శంకర్, దుర్గా ప్రసాద్ సహకారంతో యంగ్ ఇండియన్ బ్లడ్ డోనర్స్ క్లబ్ వ్యవస్థాపక అధ్యక్షుడు జర్పుల బాలు స్టేషనరీ ఏర్పాటు చేయడమైనది. శనివారం స్టేషనరీని ఎంఈఓ నీరజ చేతుల మీదుగా విద్యార్థులకు అందించారు. అనంతరం ఆమె మాట్లాడుతూ యంగ్ ఇండియన్ బ్లడ్ డోనర్స్ క్లబ్ ఆధ్వర్యంలో ఒకవైపు అత్యవసర పరిస్థితుల్లో ఉన్న వారికి బ్లడ్ ఏర్పాటు చేస్తూ, మరో వైపు పర్యావరణ పరిరక్షణ కొరకు మొక్కలు నాటడం, ప్రభుత్వ పాఠశాలలో కావలసిన వసతులను ఏర్పాటు చేయడం, వివిధ మెడికల్ సర్వీసెస్ అందించడం, విద్యార్థులకు కావలసినవి దాతల సహకారంతో అందించడం వంటి ఎన్నో కార్యక్రమాలు చేయడం అభినందనీయమని అన్నారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు బాలాజీ, రాములు, గ్రామ పంచాయతీ సర్పంచ్ సీతారాములు, కమిటీ చైర్మన్ రజిత, ఉపాధ్యాయులు రాము, వెంకటమ్మ పాల్గొన్నారు.

## తహసీల్దార్ ఎదుట ఐదుగురి బైండోవర్

ప్రజాస్ఫూర్తి ,జన్నారం:జన్నారం పోలీస్ స్టేషన్ పరిధిలోని సేవాదాస్ నగర్ చర్చి సమీపంలో మూడు రోజుల క్రితం పేకాట ఆడుతూ పట్టుబడిన ఐదుగురు వ్యక్తులను శనివారం రోజున తహశీల్దార్ ఎదుట బైండోవర్ చేసినట్లు ఎస్.ఐ గుర్రపు ఉదయ్ కిరణ్ తెలిపారు. పేకాట ఆడుతూ పట్టుబడ్డ జాదవ్ నూర్ సింగ్, జాడి ప్రదీప్ కుమార్, దుర్గం అనీల్, మొహమ్మద్ తబ్రేజ్, బొదాసు నర్సింహ లను తహశీల్దార్ బక్కయ్య సమక్షంలో బైండోవర్ చేశామని తెలిపారు. ఈ సందర్భంగా ఎస్.ఐ ఉదయ్ కిరణ్ మాట్లాడుతూ జూదం, పేకాట వంటి చట్టవిరుద్ధ కార్యకలాపాలకు పాల్పడటం వల్ల వ్యక్తిగతంగా, కుటుంబపరంగా మరియు సామాజికంగా నష్టపోతారని తెలిపారు. ప్రజలు ఇలాంటి చట్టవిరుద్ధ కార్యకలాపాలకు దూరంగా ఉండాలని, జూదం లేదా పేకాటకు పాల్పడినట్లయితే సంబంధిత చట్టాల ప్రకారం కఠినమైన చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ప్రజలు చట్టవిరుద్ధ కార్యకలాపాలకు దూరంగా ఉండి, శాంతిభద్రతల పరిరక్షణకు పోలీసులకు సహకరించాలని కోరారు.

# ప్రెస్ క్లబ్‌లో షాయబుల్లా ఖాన్‌కు ఘన నివాళి




ప్రజాస్ఫూర్తి, భద్రాద్రి కొత్తగూడెం:కొత్తగూడెం ప్రెస్ క్లబ్ ఆధ్వర్యంలో ప్రముఖ జర్నలిస్టు షాయబుల్లా ఖాన్ వర్ధంతి సందర్భంగా శనివారం ఆయన చిత్రపటానికి జర్నలిస్టులు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా పలువురు జర్నలిస్టులు మాట్లాడుతూ ప్రజా సమస్యలను వెలుగులోకి తీసుకురావడంలో, నిజాలను నిర్భయంగా ప్రజల ముందుకు తీసుకురావడంలో షాయబుల్లా ఖాన్ చేసిన సేవలు చిరస్మరణీయమన్నారు. పాత్రికేయ రంగంలో ఆయన చూపిన ధైర్యం, నిబద్ధత నేటి జర్నలిస్టులకు స్ఫూర్తిదాయకమని పేర్కొన్నారు. ప్రజల పక్షాన నిలబడి వాస్తవాలను నిర్భయంగా వెల్లడించడమే ఆయనకు అందించే నిజమైన నివాళి అని అన్నారు. కార్యక్రమంలో వివిధ పత్రికలు, న్యూస్ ఛానెల్ల జర్నలిస్టులు గోవింద్, నవీన్, రాజేందర్, సత్యప్రకాష్, ఉమాకాంత్, జీవన్, మోటమర్రి రామకృష్ణ, జునుమాల రమేష్, రేశ్వంత్ పండుగ, ఏర్పుల సుధాకర్, కొండా జంపన్న, కవటం శ్రీనివాస్, కోల కుమార్, బిగ్ టీవీ నాగేశ్వరావు, సీవీఆర్ రమేష్, అఫ్జల్ పఠాన్ తదితరులు పాల్గొన్నారు.

# రవీందర్‌పై దాడిని ఖండిస్తున్నాం



జయశంకర్ భూపాలపల్లి జిల్లా,ప్రజా స్ఫూర్తి: ఆర్‌బీ న్యూస్ రిపోర్టర్ పుల్ల రవీందర్‌పై జరిగిన దాడిని తీవ్రంగా ఖండిస్తున్నామని కాంగ్రెస్ మండల అధ్యక్షుడు దబ్బెట అనిల్ అన్నారు. వ్యవసాయ భూమి వివాదం నేపథ్యంలో జరిగిన ఈ ఘటన వ్యక్తిగత దాడిగానే భావిస్తున్నామని తెలిపారు.గాయపడిన రవీందర్‌ను ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణరావు పరామర్శించి, నిందితులపై కఠిన చర్యలు తీసుకోవాలని పోలీసులకు సూచించారని చెప్పారు. పోలీసులు నిందితులను అదుపులోకి తీసుకుని కేసు నమోదు చేసి రిమాండ్‌కు తరలించారని తెలిపారు. దాడి ఘటనతో ఎమ్మెల్యేకు, కాంగ్రెస్ పార్టీకి ఎలాంటి సంబంధం లేదని స్పష్టం చేశారు. రాజకీయ లబ్ధి కోసం ప్రతిపక్షాలు అసత్య ఆరోపణలు చేయడం సరికాదన్నారు. ఘటనపై పోలీసులు సమగ్ర దర్యాప్తు చేసి, వాస్తవాలను వెలుగులోకి తీసుకురావాలని కోరారు.ఈకార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు పింగలి జ్యోతి, గంగాధర రవీందర్, పిట్టల సాంబయ్య, కట్కూరి పద్మ నరేందర్ తదితరులు పాల్గొన్నారు.

# నీటి కుంటల నిర్మాణంతో భూగర్భ జలాల అభివృద్ధి

* జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్



ప్రజాస్ఫూర్తి, ఖమ్మం జిల్లా : రైతుల పొలాల్లో నిర్మిస్తున్న నీటి కుంటలు (ఫారం పాండ్లు) భూగర్భ జలాల అభివృద్ధికి ఎంతగానో దోహదపడతాయని జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్ అన్నారు.శనివారం కూసుమంచి మండల కేంద్రానికి చెందిన రైతు అర్వపల్లి వెంకటేశ్వర్లు పొలంలో నిర్మిస్తున్న నీటి కుంటను కలెక్టర్ క్షేత్రస్థాయిలో పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ ప్రధాన రహదారి నుంచి సుమారు 600 మీటర్ల మేర డొంక రహదారిలో నడుచుకుంటూ వెళ్లి నీటి కుంట నిర్మాణ పనులను పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, నీటి కుంటల నిర్మాణం వల్ల వర్షపు నీటిని నిల్వ చేసుకోవడంతో పాటు, ఆ నీరు భూమిలోకి ఇంకి సమీపంలోని బోర్లు, బావుల్లో భూగర్భ జలమట్టం పెరుగుతుందని అన్నారు. నీటి నిల్వలు పెరగడం వల్ల భవిష్యత్తులో మత్స్య సంపద అభివృద్ధికి కూడా అవకాశం ఉంటుందని తెలిపారు. రైతులు తమ పొలాల్లో నీటి సంరక్షణకు ప్రాధాన్యతనిస్తూ ప్రభుత్వం అందిస్తున్న పథకాలను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. అనంతరం నీటి కుంట నిర్మాణం, పనుల పురోగతి, రైతులకు కలిగే ప్రయోజనాలపై సంబంధిత అధికారులతో కలెక్టర్ వివరాలు తెలుసుకున్నారు. క్షేత్రస్థాయిలో పనులను పరిశీలించి, రైతులకు ఉపయోగపడే విధంగా పనులు నాణ్యతతో చేపట్టాలని సూచించారు.ఈ కార్యక్రమంలో కూసుమంచి తహసీల్దార్ సైదులు, గ్రామపంచాయతీ సర్పంచ్ కొండ కృష్ణవేణి, గ్రామపంచాయతీ కార్యదర్శి, వ్యవసాయ శాఖ అధికారులు, రైతులు, తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా రాజా బహదూర్ వెంకట రామారెడ్డి జయంతి వేడుకలు




ప్రజాస్ఫూర్తి , నల్లగొండ: తెలంగాణ రెడ్డి సంఘం నల్లగొండ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో రాజా బహదూర్ వెంకట రామారెడ్డి జయంతి వేడుకలను సంఘ కార్యాలయంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథులుగా గ్రంథాలయ మాజీ చైర్మన్ గాదె వినోద్ రెడ్డి మరియు తెలంగాణ రెడ్డి సంఘం రాష్ట్ర నాయకులు వంగల అనిల్ రెడ్డి పాల్గొని రాజా బహదూర్ వెంకట రామారెడ్డి చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు.ఈ కార్యక్రమంలో తెలంగాణ రెడ్డి సంఘం నల్లగొండ జిల్లా నాయకులు,గాదె సైదిరెడ్డి కోమటిరెడ్డి అరుణ,బుచ్చిరెడ్డి, కంచరకుంట్ల వెంకట్ రెడ్డి, అలుగుబెల్లి వెంకట్ రెడ్డి, దొనాలా నాగార్జున రెడ్డి, గుండ్రెడ్డి వెంకట్రెడ్డి, చెంతపల్లి సాధలక్ష్మి ఏమిరెడ్డి సతీష్ రెడ్డి, అలుగుబెల్లి శ్యామ్ సుందర్ రెడ్డి, మేరెడ్డి ప్రవీణ్ రెడ్డి,మెట్టు భాస్కర్ రెడ్డి,అనిల్ రెడ్డి, కోట్ల అశోక్ రెడ్డి కార్యకర్తలు, సంఘ సభ్యులు తదితరులు పాల్గొని రాజా బహదూర్ వెంకట రామారెడ్డి కి ఘనంగా నివాళులర్పించారు.

# హైదరాబాద్‌లో ఘనంగా అయ్యప్ప మంత్రదీక్ష

* **తొలిసారిగా కేరళ తాంత్రిక సంప్రదాయంలో అయ్యప్ప పూజా**
* **సెప్టెంబర్ 4 లోపు పేర్ల నమోదుకు అవకాశం**

(హైదరాబాద్,ప్రజాస్ఫూర్తి) అయ్యప్ప స్వామి భక్తులకు ఆధ్యాత్మికంగా విశిష్టమైన అవకాశాన్ని కల్పించే ఉద్దేశంతో కేరళ తంత్ర సంప్రదాయ అయ్యప్ప మంత్రదీక్ష, మంత్రోపదేశ మహోత్సవాన్ని హైదరాబాద్‌లో నిర్వహించేందుకు ఏర్పాట్లు చేస్తున్నట్లు నిర్వాహకులు కే. నిరంజన్ రావు తెలిపారు. సంప్రదాయబద్ధమైన తాంత్రిక విధానాలు, పూజలు, హోమాలు, మంత్రోపదేశం తదితర ఆధ్యాత్మిక కార్యక్రమాలతో ఈ మహోత్సవాన్ని నగరంలో తొలిసారిగా కేరళ సంప్రదాయబద్ధమైన అయ్యప్ప పూజా విధానాలను అభ్యసించిన వారిచే నిర్వహించనున్నారు. భక్తుల సమ్మేళనంలో కేరళ ప్రభుత్వ గుర్తింపు పొందిన చెంగన్నూర్ మంత్ర విద్యాపీఠంకు చెందిన తాంత్రిక గురుకులంలో ప్రామాణిక ఆలయ పూజా విధానాలు,ఆచారాలను అభ్యసించిన అయ్యప్ప భక్తులు పాల్గొననున్నారు. ఈ సందర్భంగా పవిత్రమైన అయ్యప్ప మంత్రోపదేశం (ఆధ్యాత్మిక దీక్ష) కూడా నిర్వహించనున్నారు. ఈ కార్యక్రమంలో కేరళకు చెందిన ప్రముఖ తంత్ర గురువు, మంత్ర విద్యాపీఠం అధిపతి బ్రహ్మశ్రీ టి.డి.పి. నంబూద్రి గురూజీ ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు, తాంత్రిక సంప్రదాయబద్ధమైన అయ్యప్ప ఆరాధనా కార్యక్రమాలు నిర్వహించనున్నారు. కేరళ ఆలయ సంప్రదాయాలకు అనుగుణంగా అయ్యప్ప స్వామి పూజా విధానాలను భక్తులకు మరింతగా పరిచయం చేయడం, ఆధ్యాత్మిక అవగాహన పెంపొందించడం ఈ సమ్మేళనం ప్రధాన ఉద్దేశ్యంగా నిర్వాహకులు పేర్కొన్నారు.గురువు సన్నిధిలో సంప్రదాయ



విధానాలను అనుసరిస్తూ శ్రీ అయ్యప్ప స్వామి ఆరాధన, మంత్రదీక్ష, మంత్రోపదేశం తదితర కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు నిర్వాహకులు వెల్లడించారు. భక్తులకు ఆధ్యాత్మిక మార్గదర్శకత్వం అందించడంతో పాటు అయ్యప్ప ఆరాధనా విధానాలపై అవగాహన కల్పించడమే కార్యక్రమ ప్రధాన ఉద్దేశ్యమని తెలిపారు.

* **రెండు రోజుల పాటు ప్రత్యేక కార్యక్రమాలు**

హైదరాబాద్‌లోని గుడ్ల పోచంపల్లి లో ఉన్న ఏవిఆర్ కన్వెన్షన్ హాల్ నిర్వహించనున్నారు. రెండు రోజుల పాటు అధ్యాత్మిక కార్యక్రమాలు జరుగనున్నాయి. మొదటి రోజు సెప్టెంబర్ 6 ఆదివారం వివిధ ఆధ్యాత్మిక కార్యక్రమాలను నిర్వహించనున్నారు. ఉదయం ప్రస్తుతం ఇప్పటికే శిక్షణ పొందుతున్న విద్యార్థులకు ప్రాక్టికల్ శిక్షణ కార్యక్రమం, అనంతరం అయ్యప్ప భజన కార్యక్రమాలు ఉంటాయని నిర్వాహకులు పేర్కొన్నారు. భక్తులు సమయానికి హాజరై కార్యక్రమాల్లో పాల్గొనాలని సూచించారు. రెండో రోజు సెప్టెంబర్ 7 న సోమవారం ప్రధానంగా మంత్రోపదేశం తీసుకునేందుకు నమోదు చేసుకున్న ఔత్సాహికులకు అయ్యప్ప మంత్రోపదేశ మహోత్సవం నిర్వహించనున్నారు. మంత్రోపదేశం తీసుకునేందుకు సెప్టెంబర్ 4వ తేదీ లోపు నమోదు చేసుకునే అవకాశం ఉందని నిర్వాహకులు తెలిపారు. ఉదయం ప్రారంభమయ్యే మంత్రోపదేశం కార్యక్రమం మధ్యాహ్నం వరకు కొనసాగనుంది. హైదరాబాద్‌తో పాటు వివిధ రాష్ట్రాలు, తెలంగాణలోని వివిధ ప్రాంతాల నుంచి అయ్యప్ప భక్తులు, స్వాములు కార్యక్రమానికి హాజరయ్యే అవకాశం ఉందని నిర్వాహకులు తెలిపారు. కార్యక్రమానికి వచ్చే భక్తుల సౌకర్యార్థం పరిమిత సంఖ్యలో వసతి సదుపాయం కూడా ఏర్పాటు చేసినట్లు వెల్లడించారు.సుమారు 30 మంది వరకు వసతి కల్పించే అవకాశం ఉన్నందున ముందుగా నమోదు చేసుకోవాలని సూచించారు.

* **ఆధ్యాత్మిక అనుష్ఠానాలకు ప్రత్యేక ప్రాధాన్యం**

ఈ మహోత్సవంలో భాగంగా మహాగణపతి హోమం, పితృ వందనం, పూజా కార్యక్రమాలు, కలశ పూజ, అభిషేకం, మాతృ వందనం, మంత్రోపదేశం, భిక్షాకరణం తదితర ధార్మిక కార్యక్రమాలను నిర్వహించనున్నారు. మహాగణపతి హోమం ద్వారా కార్యక్రమానికి విఘ్నాలు తొలగి శుభప్రదమైన వాతావరణం ఏర్పడాలని ప్రార్థనలు చేయనున్నారు. పితృ వందనం ద్వారా పూర్వీకులను స్మరించుకోవడం, పూజా కార్యక్రమాల ద్వారా ఆధ్యాత్మిక శ్రద్ధను పెంపొందించడం, కలశ పూజ-అభిషేకం ద్వారా సంప్రదాయ ఆచారాలను నిర్వహించడం వంటి కార్యక్రమాలకు ప్రాధాన్యత ఇవ్వనున్నట్లు వివరించారు. అలాగే అయ్యప్ప స్వామి భక్తులు గురువు మార్గదర్శకత్వంలో మంత్రోపదేశాన్ని స్వీకరించి తమ ఆధ్యాత్మిక సాధనను కొనసాగించేందుకు ఈ కార్యక్రమం ఉపయోగపడుతుందని నిర్వాహకులు తెలిపారు.

* **సంప్రదాయబద్ధమైన మంత్రదీక్షకు అవకాశం**

అయ్యప్ప స్వామి ఆరాధనలో గురువు మార్గదర్శకత్వానికి, మంత్రదీక్షకు ప్రత్యేక ప్రాధాన్యత ఉందని నిర్వాహకులు పేర్కొన్నారు. కేరళ తంత్ర సంప్రదాయ పద్ధతులను అనుసరించి నిర్వహించే ఈ కార్యక్రమం ద్వారా భక్తులు సంప్రదాయ ఆధ్యాత్మిక విధానాలను తెలుసుకునే అవకాశం ఉంటుందని తెలిపారు. మంత్రదీక్ష తీసుకోవాలనుకునే భక్తులు, అయ్యప్ప స్వామి ఆరాధనలో మరింత లోతైన ఆధ్యాత్మిక సాధన చేయాలనుకునే వారు, స్వాములు, భక్తులు ఈ కార్యక్రమంలో పాల్గొనాలని కోరారు.

* **భక్తులకు నిర్వాహకుల పిలుపు...**

అయ్యప్ప స్వామి భక్తులు, స్వాములు, ఆధ్యాత్మిక సాధకులు కార్యక్రమంలో పాల్గొని గురువుల ఆశీస్సులు పొందాలని నిర్వాహకులు పిలుపునిచ్చారు. కార్యక్రమానికి సంబంధించిన ఏర్పాట్లు, నమోదు, వసతి ఇతర వివరాల కోసం ముందుగా నిర్వాహకులను సంప్రదించాలని సూచించారు. మరిన్ని వివరాలు తెలుసుకునేందుకు నిర్వాహకులు కె. నిరంజన్ రావు గురూజీ ఫోన్ నెంబర్ 8712164646 ను సంప్రదించగలరు.

# ఉత్సహంగా భాషిత జూనియర్ కళాశాల స్వాగతోత్సవం

* **ఉన్నత లక్ష్యాన్ని చేరుకోవాలంటే క్రమశిక్షణతో పాటు కఠోర శ్రమ అవసరం**
* **భాషిత జూనియర్ కళాశాల చైర్మన్ డాక్టర్ దాయక సత్యనారాయణ**




కుత్బుల్లాపూర్, ప్రజాస్ఫూర్తి: ఐడిపిఎల్ కి చెందిన భాషిత జూనియర్ కళాశాల నూతన విద్యార్థులకు సంబంధించిన స్వాగతోత్సవ కార్యక్రమం షాపూర్ నగర్ లోని శుభమ్ సెలబ్రేషన్స్ లో శనివారం ఉత్సాహంగా జరుపుకున్నారు.ఈ కార్యక్రమంలో జూనియర్ విద్యార్థినీ విద్యార్థులు,సీనియర్ విద్యార్థినీ విద్యార్థులు, టీచింగ్ సిబ్బంది, నాన్ టీచింగ్ సిబ్బంది, యాజమాన్యం పాల్గొని జ్యోతి ప్రజ్వలనతో కార్యక్రమం ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో జబర్దస్తనుండి అదుర్స్ ఆనంద్,అవతార్ చిట్టిబాబు, జబర్దస్త్ ఫణితోపాటు భాషిత జూనియర్ కళాశాల చైర్మన్ డాక్టర్ దాయక సత్యనారాయణ, కరస్పాండెంట్ తాటిచెర్ల శైలజ, డైరెక్టర్ తాటి చెర్ల హేమలత, క్యాంపస్ అధినేత తాటిచెర్ల కృష్ణ పాల్గొన్నారు.అనంతరం అదుర్స్ ఆనంద్, అవతార్ చిట్టిబాబు, జబర్దస్త్ ఫణి లు వివిధ స్కిట్ లు, కామెడీ పంచ్ లు, డాన్స్ లతో ఆహుతులను అలరింపజేశారు. ఈసందర్భంగా కళాశాల చైర్మన్ డాక్టర్ దాయక సత్యనారాయణ మాట్లాడుతూ ఐఐటి, నీట్ వంటి జాతీయ స్థాయి ర్యాంకులు సాధించాలంటే విద్యార్థులందరూ పూర్తి క్రమశిక్షణతో పాటు కఠోర శ్రమ, ఏకాగ్రత,సమయపాలన అవసరమన్నారు. విద్యార్థినీ విద్యార్థులలో లక్ష్యం పట్ల అవగాహన,ఉత్సాహం నింపారు. ఈ కార్యక్రమంలో విద్యార్థినీ విద్యార్థులు ఆట పాటలతో, డాన్స్ లతో,కామెడీ స్కిట్ లతో, ర్యాంప్ వాక్ లతో రోజంతా కేరింతలు కొట్టారు.చివరిగా విద్యార్థులందరూ భాషిత జూనియర్ కళాశాల ద్వారా రాష్ట్ర, జాతీయ స్థాయి ర్యాంకులు సాధిస్తామని ప్రతిన చేశారు. టీచింగ్, నాన్ టీచింగ్ సిబ్బంది, తల్లిదండ్రులు, శ్రేయోభిలాషులు కార్యక్రమానికి ప్రత్యేక ఆకర్షణగా నిలిచారు.అనంతరం గత సంవత్సరం రాష్ట్ర స్థాయి అకడమిక్ టాపర్స్ కి యాజమాన్యం మెరిట్ సర్టిఫికేట్స్ అందజేసి రానున్న సంవత్సరం రాష్ట్ర టాపర్ ర్యాంకర్స్ కి ఒక్కొక్కరికి లక్షరూపాయలు నగదు బహుమతిని ప్రకటించారు.ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు వారి తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

# విద్యాసంస్థల్లో హాజరుపై నిత్యం పర్యవేక్షణ




జయశంకర్ భూపాలపల్లి జిల్లా,ప్రజా స్ఫూర్తి : గిరిజన సంక్షేమ విద్యాసంస్థల్లో విద్యార్థులు, ఉపాధ్యాయుల హాజరును ప్రతిరోజూ పర్యవేక్షించాలని ఐటీడీఏ ఏటూరునాగారం ప్రాజెక్టు అధికారి లెనిన్ వత్సల్ టోప్పో ఆదేశించారు. శనివారం మహాదేవపురంలో విద్యాసంస్థలు, ఇంజనీరింగ్ పనులపై నిర్వహించిన సమీక్షా సమావేశంలో ఆయన మాట్లాడారు. విద్యార్థుల వ్యక్తిగత బ్యాంకు, పోస్టాఫీసు ఖాతాలు, ఆదాయ,కుల ధ్రువీకరణ పత్రాల జారీపై సమీక్షించారు. అర్హులైన విద్యార్థులకు ప్రీమెట్రిక్ ఉపకార వేతనాలు వెంటనే అందేలా చర్యలు తీసుకోవాలని జిల్లా గిరిజన అభివృద్ధి అధికారి (డీటీడీఓ)ను ఆదేశించారు. విద్యార్థులకు యూనిఫాం వస్త్రాల సరఫరా, స్వయం సహాయక సంఘాల ద్వారా దుస్తుల కుట్టింపు ప్రక్రియను వేగవంతం చేయాలని సూచించారు. విద్యార్థుల ఆరోగ్యం, ఏఎన్ఎంల అందుబాటు, వసతి గృహాల పరిశుభ్రత, పారిశుధ్యంపై ప్రత్యేక దృష్టి సారించాలని, నాణ్యమైన ఆహారం అందించాలని ఆదేశించారు.

* **పనుల్లో నాణ్యత తప్పనిసరి**

గిరిజన సంక్షేమ విద్యాసంస్థల్లో చేపడుతున్న మరమ్మతు పనులను వేగవంతం చేయాలని, కాంట్రాక్టర్లతో సమన్వయం చేసుకోవాలని డీఈ, ఏఈలను ఆదేశించారు. జిల్లాలో కొనసాగుతున్న గిరిజన సంక్షేమ ఇంజనీరింగ్ పనులను నిర్ణీత గడువులోగా పూర్తి చేయడంతోపాటు నాణ్యతా ప్రమాణాలను తప్పనిసరిగా పాటించాలని స్పష్టం చేశారు. సమావేశంలో జిల్లా గిరిజన అభివృద్ధి అధికారి జి.నాగసాగర్, డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ హరీష్, అసిస్టెంట్ గిరిజన అభివృద్ధి అధికారి శివకృష్ణ, అసిస్టెంట్ ఇంజనీర్ శ్రీనివాస్, జిల్లా ప్రధానోపాధ్యాయులు, హాస్టల్ సంక్షేమ అధికారులు పాల్గొన్నారు.

# ప్రజల మనిషి సురవరం సుధాకర్ రెడ్డి కి ఘన నివాళి



ప్రజాస్ఫూర్తి, నల్లగొండ :ప్రజల కోసం నిరంతరం రాజీలేని సమరశీల పోరాటాలు నడిపిన ప్రజల మనిషి సురవరం సుధాకర్ రెడ్డి అని సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శులు పల్లా దేవేందర్ రెడ్డి ,ఎల్ శ్రావణ్ కుమార్ పేర్కొన్నారు.అమరజీవి కామ్రేడ్ సురవరం సుధాకర్ రెడ్డి మొదటి వర్ధంతి సందర్భంగా నల్లగొండ మఖ్దూం భవన్ లో వారి చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమం లో సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు పబ్బు వీరస్వామి పట్టణ కార్యదర్శి కె ఎస్ రెడ్డి నాయకులు ముండ్ల ముత్యాలు ఎం నందం ,కె నారాయణ, కే ప్రద్యుమ్న రెడ్డి,యూసుఫ్, బాసాని వెంకటయ్య, సీతారాములు కౌసల్య ,విజయ వీరయ్య, తదితరులు పాల్గొన్నారు.

# అక్రమంగా గంజాయి చాక్లెట్లను రవాణా చేస్తున్న నలుగురు వ్యక్తులు అరెస్టు



జగద్గిరిగుట్ట,ప్రజాస్ఫూర్తి: అక్రమంగా నిషేధిత గంజాయి చాక్లెట్లను రవాణా చేస్తున్న నలుగురు వ్యక్తులను జగద్గిరిగుట్ట పోలీసులు అదుపులోకి తీసుకుని, వారి వద్ద ఉన్న సుమారు 22 కిలోల గంజాయి చాక్లెట్స్ లను పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. విశ్వసనీయ సమాచారం మేరకు ఎస్ఓటి కుత్బుల్లాపూర్ సిబ్బంది, జగద్గిరిగుట్ట పోలీసులు సంయుక్తంగా మహాదేవ్పురం, జగద్గిరిగుట్ట నందు ప్రత్యేకంగా తనిఖీలు నిర్వహించారు. ఈ తనిఖీల్లో జగద్గిరిగుట్టకు చెందిన ముగ్గురు వ్యక్తులతోపాటు మహారాష్ట నాందేడ్ కు చెందిన ఓ మహిళ గంజాయి చాక్లెట్స్ లను అక్రమంగా తరలిస్తున్నారు. ఈ ఘటనకు సంబంధించి కేసు నమోదు చేసి, గంజాయి చాక్లెట్స్ లను ఎక్కడి నుంచి తీసుకువచ్చారు, ఎక్కడికి తరలిస్తున్నారు, ఈ అక్రమ రవాణా వెనుక మరెవరెవరి ప్రమేయం ఉంది అనే అంశాలపై పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు. మాదకద్రవ్యాల అక్రమ రవాణా, విక్రయం ,వినియోగానికి పాల్పడే వారిపై కఠినమైన చట్టపరమైన చర్యలు తీసుకుంటామని పోలీసులు తెలిపారు. మాదకద్రవ్యాల నిర్మూలనలో భాగంగా ఇటువంటి అక్రమ కార్యకలాపాలపై నిరంతరం నిఘా కొనసాగిస్తామని పేర్కొన్నారు. ఎస్ఓటి కుత్బుల్లాపూర్, జగద్గిరిగుట్ట పోలీసులు సమన్వయంతో నిర్వహించిన ఈ చర్యలో 22 కిలోల గంజాయి చాక్లెట్స్లను స్వాధీనం చేసుకున్నారు.

# అనారోగ్య బాధితురాలికి రూ.3.50 లక్షల ఎల్.ఓ.సి



జయశంకర్ భూపాలపల్లి జిల్లా,ప్రజా స్ఫూర్తి : అనారోగ్యంతో బాధపడుతున్న శాయంపేట మండల కేంద్రానికి చెందిన దానం మేఘనకు చికిత్స నిమిత్తం ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణరావు రూ.3.50 లక్షల ఎల్.ఓ.సి అందజేశారు. శనివారం భూపాలపల్లి ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో బాధితురాలికి ఈ ఆర్థిక సహాయాన్ని అందించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ఆరోగ్యశ్రీలో కవర్ కాని వ్యాధులకు చికిత్స పొందుతున్న పేద, మధ్యతరగతి కుటుంబాలకు ప్రభుత్వం ఎల్.ఓ.సి ద్వారా ఆర్థిక సహాయం అందిస్తోందన్నారు. అర్హులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఆర్థిక సహాయం అందించి అండగా నిలిచిన ఎమ్మెల్యేకు మేఘన కుటుంబ సభ్యులు కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

# మాదకద్రవ్యాల నివారణ కేంద్రాలకు ఎన్జీవోల నుంచి దరఖాస్తుల ఆహ్వానం



జయశంకర్ భూపాలపల్లి జిల్లా,ప్రజా స్ఫూర్తి : మాదకద్రవ్యాల వినియోగాన్ని అరికట్టేందుకు కేంద్ర ప్రభుత్వం చేపట్టిన జాతీయ కార్యాచరణ ప్రణాళికలో భాగంగా జిల్లాలో డీఅడిక్షన్ కేంద్రాల ఏర్పాటుకు అర్హత కలిగిన స్వచ్ఛంద సంస్థల నుంచి దరఖాస్తులను ఆహ్వానిస్తున్నట్లు జిల్లా సంక్షేమ శాఖ అధికారులు తెలిపారు. భారత ప్రభుత్వం సామాజిక న్యాయం, సాధికారత మంత్రిత్వశాఖ ఆధ్వర్యంలో దేశవ్యాప్తంగా గుర్తించిన 315 గ్యాప్ జిల్లాల్లో 'నేషనల్ యాక్షన్ ప్లాన్ ఫర్ డ్రగ్ డిమాండ్ రిడక్షన్' కార్యక్రమం అమలవుతోంది. ఇందులో తెలంగాణలోని 17 జిల్లాలు ఉన్నాయి. జయశంకర్ భూపాలపల్లి జిల్లా కూడా ఈ కార్యక్రమంలో భాగంగా ఉంది.

**ఎవరు దరఖాస్తు చేసుకోవచ్చు?**

మంత్రిత్వశాఖ లేదా రాష్ట్ర ప్రభుత్వం నుంచి నిధులు పొందుతున్న ఐఆర్‌సీఏ , డీఅడిక్షన్ కేంద్రాలు, ప్రభుత్వ ఆసుపత్రులు, ప్రైవేటు డీఅడిక్షన్ కేంద్రాలు కనీసం రెండేళ్లుగా నిర్వహణలో ఉన్నట్లయితే అర్హత పొందుతాయి. అలాగే యువజన సంఘాలు, స్వచ్ఛంద సంస్థలు కూడా నిబంధనల మేరకు దరఖాస్తు చేసుకోవచ్చు.

*** పడకల సంఖ్య ఆధారంగా సౌకర్యాలు**

15 మంది రోగుల సామర్థ్యం కలిగిన కేంద్రాలకు గ్రామీణ ప్రాంతాల్లో 4,000 చదరపు అడుగులు, పట్టణ ప్రాంతాల్లో 3,000 చదరపు అడుగుల స్థలం ఉండాలి. 30 మంది రోగుల సామర్థ్యం కలిగిన కేంద్రాలకు గ్రామీణ ప్రాంతాల్లో 5,000, పట్టణ ప్రాంతాల్లో 4,000 చదరపు అడుగుల స్థలం అవసరం. కేంద్రంలో ట్రీట్‌మెంట్ కమ్ రిహాబిలిటేషన్ సెంటర్, డ్రగ్‌ఇన్ సెంటర్, కౌన్సెలింగ్ తదితర సౌకర్యాలను ఏర్పాటు చేయాల్సి ఉంటుంది. అడిక్షన్ నివారణ, చికిత్స, పునరావాస సేవలను నిబంధనల ప్రకారం అందించాల్సి ఉంటుంది.

**ఆన్‌లైన్‌లో దరఖాస్తులు**

అర్హత కలిగిన సంస్థలు కేంద్ర సామాజిక న్యాయం, సాధికారత మంత్రిత్వశాఖకు చెందిన ఇఅనుదాన్ పోర్టల్ ద్వారా ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకోవాలి. ప్రభుత్వ నిబంధనల ప్రకారం అవసరమైన పత్రాలను సమర్పించాల్సి ఉంటుంది.జయశంకర్ భూపాలపల్లి జిల్లాలోని అర్హత కలిగిన సంస్థలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకుని సకాలంలో ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకోవాలని జిల్లా సంక్షేమ శాఖ అధికారులు సూచించారు.

# పాలిటెక్నిక్ విద్యను నిర్వీర్యం చేసే కుట్రలు మానుకోవాలి




ప్రజాస్ఫూర్తి , కొత్తగూడెం : కొత్తగూడెం పట్టణంలో గల పాలిటెక్నిక్ కళాశాల ఆవరణలో ఏఐఎస్ఎఫ్ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా జిల్లా కార్యదర్శి వరక అజిత్ మాట్లాడుతూ పాలిటెక్నిక్ కళాశాలలను యంగ్ ఇండియా స్కిల్స్ యూనివర్సిటీలో అనుసంధానం చేసే ఆలోచనను విరమించుకోవాలని , వేలాది మంది విద్యార్థుల విద్యా, ఉపాధి అవకాశాలపై ప్రభావం పడే ప్రమాదం ఉందన్నారు. డిప్లొమా విద్యార్థులకు ఉన్నత విద్యలో అవకాశాలు కల్పించే లాటరల్ ఎంట్రీ విధానాన్ని కొనసాగించాలని, విద్యార్థులకు నష్టం కలిగించే శక్తి స్కీమ్‌ను, జీవో నెంబర్ 97ను వెంటనే ఉపసంహరించుకోవాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా సహాయ కార్యదర్శి మాణిక్యాల వినయ్, నాయకులు సంజయ్, జయదీప్ .ముదిగొండ నిరీక్షణ . ప్రియాంషీ .సాయి కృష్ణ . నీలాద్రి బంది హాని కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# సివిల్ సర్వీసెస్ క్రీడా జట్ల ఎంపికకు దరఖాస్తులు

జయశంకర్ భూపాలపల్లి జిల్లా,ప్రజా స్ఫూర్తి : అఖిల భారత సివిల్ సర్వీసెస్ టోర్నమెంట్-202627లో పాల్గొనే తెలంగాణ రాష్ట్ర జట్ల ఎంపిక పోటీలకు జిల్లా నుంచి ఆసక్తి ఉన్న ప్రభుత్వ ఉద్యోగులు దరఖాస్తు చేసుకోవాలని జిల్లా యువజన, క్రీడల అధికారి చిర్ర రఘు తెలిపారు. సెప్టెంబరు 8, 9 తేదీల్లో హైదరాబాద్‌లో రాష్ట్రస్థాయి ఎంపిక పోటీలు నిర్వహించనున్నట్లు పేర్కొన్నారు. అథ్లెటిక్స్, క్రికెట్, చెస్, క్యారమ్, హాకీ, పవర్ లిఫ్టింగ్, స్విమ్మింగ్, టేబుల్ టెన్నిస్, వాలీబాల్, వెయిట్ లిఫ్టింగ్, రెజ్లింగ్, ఖోఖో, యోగా, లాన్ టెన్నిస్, బాస్కెట్‌బాల్, షటిల్ బ్యాడ్మింటన్, కబడ్డీ, ఫుట్‌బాల్ తదితర క్రీడల్లో ఎంపికలు ఉంటాయని తెలిపారు.జిల్లాలోని ఆసక్తి గల సివిల్ సర్వీసెస్ ఉద్యోగులు సెప్టెంబరు 2న మధ్యాహ్నం 2 గంటల్లోగా మంజూర్‌నగర్‌లోని జిల్లా కార్యాలయాల సముదాయంలోని జిల్లా యువజన, క్రీడల శాఖ కార్యాలయం (రూమ్ నం. F25/A)లో నమోదు చేసుకోవాలని సూచించారు. ఆన్‌లైన్ ద్వారా రిజిస్ట్రేషన్ చేసుకున్న వారినే జిల్లా, రాష్ట్రస్థాయి పోటీలకు పంపుతామని స్పష్టం చేశారు.రిజిస్ట్రేషన్ కోసం ఇచ్చిన లింక్‌ను వినియోగించాలని, మరిన్ని వివరాలకు 9618011096 నంబర్‌ను సంప్రదించాలని సూచించారు. ఈ అవకాశాన్ని ఆసక్తి గల ప్రభుత్వ ఉద్యోగులు సద్వినియోగం చేసుకోవాలని రఘు కోరారు.

# మృతుల కుటుంబాలను పరామర్శించిన ఎమ్మెల్యే జీఎస్సార్



జయశంకర్ భూపాలపల్లి జిల్లా,ప్రజా స్ఫూర్తి : భూపాలపల్లి మండలంలోని ఎస్.ఎం. కొత్తపల్లి, మొరంచపల్లి, గణపురం మండలంలోని కొండాపూర్ గ్రామాల్లో ఇటీవల మృతి చెందిన వారి కుటుంబాలను ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు పరామర్శించారు. మృతుల చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. మృతుల కుటుంబ సభ్యులను ఓదార్చి, వారికి తన ప్రగాఢ సానుభూతిని తెలిపారు. మృతుల్లో జంజర్ల నర్సమ్మ, నరెడ్ల మధురమ్మ, మామిడి సలేందర్ ఉన్నారు.ఈ కార్యక్రమంలో ఆయా మండలాల ప్రజాప్రతినిధులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# కేటీపీపీ ముందు బస్సులు ఆపాలి

*** భూపాలపల్లి డిపో మేనేజర్‌కు ఏఐటీయూసీ, హెచ్-64 రీజినల్ కమిటీ వినతి**



జయశంకర్ భూపాలపల్లి జిల్లా,ప్రజా స్ఫూర్తి: పరకాల నుంచి భూపాలపల్లి మీదుగా నడిచే టీజీఎస్‌ఆర్టీసీ బస్సులను కేటీపీపీ ముందు నిలిపేలా చర్యలు తీసుకోవాలని ఏఐటీయూసీ, హెచ్ 64 కేటీపీపీ రీజినల్ కమిటీ డిమాండ్ చేసింది. ఈ మేరకు రీజినల్ కమిటీ అధ్యక్షుడు కోల శ్యామ్ ఆధ్వర్యంలో భూపాలపల్లి డిపో మేనేజర్‌కు వినతిపత్రం అందజేశారు. కేటీపీపీలో విధులు ముగించుకుని భూపాలపల్లి వెళ్లే కార్మికులు, ఉద్యోగులు బస్సులు ఆగకపోవడంతో ప్రైవేటు వాహనాలను ఆశ్రయించాల్సి వస్తోందని తెలిపారు. దీంతో అదనపు ప్రయాణ ఖర్చుతో పాటు, రాత్రి షిఫ్ట్ ముగించుకుని వెళ్లే కార్మికుల భద్రతకు ఇబ్బందులు ఎదురవుతున్నాయని పేర్కొన్నారు. కేటీపీపీ ముందు బస్సులు ఆగేలా డ్రైవర్లకు స్పష్టమైన ఆదేశాలు ఇవ్వాలని కోరారు.దీనిపై డిపో మేనేజర్ సానుకూలంగా స్పందించి కేటీపీపీ ముందు బస్సులు నిలిపేలా ఆదేశాలు ఇస్తామని హామీ ఇచ్చారు. ఎవరైనా డ్రైవర్లు బస్సులు నిలపకపోతే తన దృష్టికి తీసుకురావాలని సూచించారు.కార్యక్రమంలో రీజినల్ కార్యదర్శి గోపిరెడ్డి కిరణ్, నాయకులు పెరుక రాజేష్, బండారి నగేష్, శ్రీరాముల వెంకటమ్మ, హామీజా, విజయ పాల్గొన్నారు.

# అధికారులపై ఎమ్మెల్యే అనిల్ జాదవ్ ఆగ్రహం

ఆదిలాబాద్ జిల్లా, ప్రజాస్ఫూర్తి :మంత్రి అడ్లూరి లక్ష్మణ్ అధ్యక్షతన శనివారం ఉట్నూర్ లో నిర్వహించిన ఆదిలాబాద్ జిల్లా గిరిజన సంక్షేమం, సాంఘిక సంక్షేమం, దివ్యాంగుల శాఖల అధికారులతో అభివృద్ధి, సమీక్ష సమావేశంలో బోథ్ ఎమ్మెల్యే అనిల్ జాదవ్ పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే అనిల్ జాదవ్ మాట్లాడుతూ అధికారుల పనితీరుపై ఆగ్రహం వ్యక్తం చేశారు. రాష్ట్ర మంత్రి వచ్చి దివ్యాంగులకు సైకిళ్ళు అందజేసే విషయం కనీసం ఎమ్మెల్యేలకు సమాచారం లేదని మండిపడ్డారు. ప్రజలు ఎన్నుకున్న ఎమ్మెల్యేలకు అధికారులు కనీసం సమాచారం ఇవ్వకపోవడం సరైన పద్ధతి కాదని మండిపడ్డారు. వందలాది ఏండ్లుగా మారుమూల ప్రాంతాల్లో నివసిస్తున్న గిరిజనులకు కొత్తగా తీసుకొచ్చిన చట్టాలతో ఇబ్బందులు పెట్టడం సమంజసం కాదని, అటవీ అధికారులు గిరిజనులను హింసించడం మానుకోవాలన్నారు.

# మానవ అక్రమ రవాణా డ్రగ్స్ పట్ల అప్రమత్తంగా ఉండాలి

*** ప్రభుత్వ జూనియర్ కళాశాలలో విద్యార్థులకు అవగాహన**



కూసుమంచి, ప్రజా స్ఫూర్తి : మానవ అక్రమ రవాణా, మాదకద్రవ్యాల ఉపయోగం ప్రస్తుతం సమాజానికి పెను సవాల్ గా మారిందని ప్రజ్వల ఫౌండేషన్ సీనియర్ కో ఆర్డినేటర్ శ్రావ్య శృతి, అసిస్టెంట్ కో ఆర్డినేటర్లు హరీష్, నాగరాణి అన్నారు. శనివారం కూసుమంచి ప్రభుత్వ జూనియర్ కళాశాల, కూసుమంచిలో ప్రజ్వల ఫౌండేషన్, హైదరాబాద్ ఆధ్వర్యంలో విద్యార్థులకు మానవ అక్రమ రవాణా, డ్రగ్ అబ్యూస్, సోషల్ మీడియా వినియోగం, వ్యక్తిగత భద్రతపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రజ్వల ఫౌండేషన్ సీనియర్ కోఆర్డినేటర్ శ్రావ్య శృతి, అసిస్టెంట్ కోఆర్డినేటర్లు హరీష్, నాగరాణి విద్యార్థులకు సమగ్రంగా ఓరియంటేషన్ కార్యక్రమాన్ని నిర్వహించారు. మానవ అక్రమ రవాణా అంటే ఏమిటి..? దానికి గురయ్యే బాధితులు ఎవరు..? అక్రమ రవాణా ముఠాలు యువతను ఏ విధంగా ఆకర్షిస్తాయి, అనుమానాస్పద పరిస్థితులను ఎలా గుర్తించాలి వంటి ముఖ్యమైన అంశాలను వివరించారు. అలాగే సోషల్ మీడియాలో అపరిచిత వ్యక్తులతో పరిచయాలు పెంచుకోవడంలో అప్రమత్తంగా ఉండాలని, వ్యక్తిగత వివరాలు, ఫొటోలు, పాస్‌వర్డ్‌లు, ఓటీపీలు తదితర సమాచారాన్ని ఎవరితోనూ పంచుకోకూడదని, అనుమానాస్పద లింకులు, ఉద్యోగ అవకాశాలు, ఆకర్షణీయమైన ఆఫర్ల పట్ల జాగ్రత్తగా ఉండాలని సూచించారు. డ్రగ్ అబ్యూస్ వల్ల కలిగే శారీరక, మానసిక, కుటుంబ, సామాజిక దుష్పరిణామాలను కూడా విద్యార్థులకు వివరించారు. అనంతరం కళాశాల ప్రిన్సిపాల్ బి. వీరభద్రరావు మాట్లాడుతూ.. విద్యార్థులకు పాఠ్యాంశాలతో పాటు సమాజంలో ఎదురయ్యే ప్రమాదాలపై అవగాహన కల్పించడం ఎంతో అవసరమని అన్నారు. ప్రజ్వల ఫౌండేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమం విద్యార్థుల్లో చైతన్యం, అప్రమత్తత పెంపొందించేందుకు ఎంతో ఉపయోగకరంగా ఉందని తెలిపారు. ఈ కార్యక్రమంలో కళాశాల అధ్యాపకులు నంద్యాల సరిత, కే. సంతోష్, ఓ. సోమలింగం, వై. నరసింహారావు, బి. స్నేహమాల, ఎస్. రజిని, వై. విజయకుమార్, అధ్యాపకేతర సిబ్బంది, విద్యార్థినీ, విద్యార్థులు పాల్గొన్నారు.

# ప్రతి బాలబాలికకు భద్రమైన బాల్యాన్ని అందించడం మనందరి బాధ్యత

*** జిల్లా న్యాయసేవా సంస్థ చైర్మన్, జిల్లా ప్రధాన న్యాయమూర్తి నాగరాజు**




ప్రజాస్ఫూర్తి, ఖమ్మం జిల్లా : ప్రతి చిన్నారికి సురక్షితమైన, భద్రమైన బాల్యాన్ని అందించడం సమాజంలోని ప్రతి ఒక్కరి ప్రాథమిక బాధ్యత అని జిల్లా న్యాయసేవా సంస్థ చైర్మన్, జిల్లా ప్రధాన న్యాయమూర్తి ఎం. నాగరాజు పిలుపునిచ్చారు. శనివారం జిల్లా న్యాయ సేవాధికార సంస్థ సమావేశ మందిరంలో జాతీయ న్యాయ సేవాధికార సంస్థ ఆధ్వర్యంలో పిల్లలకు అనుకూలమైన న్యాయ సేవల పథకం2024 క్రింద బాలల సంరక్షణ అధికారుల కోసం ఏర్పాటు చేసిన ఒక రోజు ప్రత్యేక అవగాహన సదస్సును జిల్లా ప్రధాన న్యాయమూర్తి, జిల్లా కలెక్టర్ దివాకర టీఎస్ తో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా జిల్లా ప్రధాన న్యాయమూర్తి మాట్లాడుతూ తల్లి కోడి తన రెక్కల కింద పిల్లలను పెట్టుకుని ప్రమాదాల నుండి ఎలా ఆప్యాయంగా కాపాడుకుంటుందో, సమాజంలో ఉపాధ్యాయులు కూడా విద్యార్థులను అదే రీతిలో ప్రేమతో, బాధ్యతతో సంరక్షించాలని అన్నారు. మారుతున్న కాలానికి అనుగుణంగా విద్యార్థులకు చిన్ననాటి నుంచే చట్టాలపై, తమ ప్రాథమిక హక్కులపై స్పష్టమైన అవగాహన కల్పించాలన్నారు. పాఠశాలల్లో చిన్న పిల్లలకు 'గుడ్ టచ్.. బ్యాడ్ టచ్' గురించి సరైన రీతిలో అర్థమయ్యేలా విడమరిచి చెప్పాలన్నారు. అనవసరపు స్పర్శను గుర్తించి, వెంటనే తల్లిదండ్రులకు, ఉపాధ్యాయులకు తెలిపేలా వారిలో ధైర్యాన్ని నింపాలన్నారు. విద్యార్థుల ప్రవర్తనలో ఏవైనా అసాధారణ మార్పులు (భయం, ఒంటరితనం, ఆందోళన) కనిపిస్తే టీచర్లు వెంటనే గమనించాలన్నారు. పిల్లలతో స్నేహపూర్వకంగా ఉంటూ వారి సమస్యలను తెలుసుకుని పరిష్కరించే మార్గదర్శకులుగా నిలవాలన్నారు.బాలల సంరక్షణ అధికారులు తమ విధులను కేవలం ఒక ఉద్యోగంగా కాకుండా, సామాజిక బాధ్యతగా భావించి సమర్థవంతంగా పనిచేయాలన్నారు.బాల్యాన్ని సరైన మార్గంలో తీర్చిదిద్దితేనే వారి భవిష్యత్తు, సమాజ భవిష్యత్తు బాగుంటుందని జిల్లా ప్రధాన న్యాయమూర్తి అన్నారు. కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ దివాకర టీఎస్ మాట్లాడుతూ, నేటి డిజిటల్ యుగంలో సమాజం చాలా వేగంగా మారుతోందని, దీనివల్ల బాలలు ఎదుర్కొంటున్న సమస్యలు, సవాళ్లు కూడా కొత్త రూపు సంతరించుకుంటున్నాయని అన్నారు. అధికారులందరూ చట్ట పరిధిని, తాజా నిబంధనలను క్షుణ్ణంగా అర్థం చేసుకుని, సమర్థవంతంగా విధులు నిర్వహించాలని తెలిపారు. చట్టాల అమలు క్షేత్రస్థాయిలో మాత్రమే స్పష్టమైన ఫలితాలను ఇస్తుందని, అందుకే ప్రాథమిక స్థాయిలో పనిచేసే సిబ్బందికి చట్టాలపై నిరంతరం అవగాహన కల్పించాల్సిన బాధ్యత ఉన్నతాధికారులపై ఉందన్నారు.ఈ కార్యక్రమంలో న్యాయమూర్తులు డా. పి.పి. కృష్ణ అర్జున్, డా. జి.వి. మహేష్ నాథ్, వి. శ్రీనయ్య, ఎం. శ్రీనివాస్, ఎం. కల్పన, వి. శివ రంజని, టి. మురళి మోహన్, పి. దేవి మానస, షేక్ మీరా ఖాసీం సాహెబ్, కె. జ్యోతిర్మయి, బి. రజని, వై. బిందుప్రియ, ఏ. ప్రవీణ్, బి. నాగలక్ష్మి, జి. అఖిల గౌడ్, వి. దీప్తి, జి. నిష్క, బి. నాగ సుమ బాల, వి. లావణ్య, జిల్లా బాల సంరక్షణ అధికారిణి విష్ణు వందన, విద్యాశాఖ అధికారులు, ఉపాధ్యాయులు, తదితరులు పాల్గొన్నారు.

# బాలల హక్కులపై ప్రతి ఒక్కరూ అవగాహన కలిగి ఉండాలి

*** జిల్లా జడ్జి పి.లక్ష్మీ శారద**



ప్రజాస్ఫూర్తి, సూర్యాపేట:సమాజంలో చిన్నారులకు సురక్షితమైన, స్వేచ్ఛాయుతమైన వాతావరణాన్ని కల్పించాల్సిన కనీస బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని ప్రిన్సిపల్ జిల్లా సెషన్స్ జడ్జి, జిల్లా న్యాయసేవా ప్రాధికార సంస్థ (డీఎల్ఎస్ఏ) చైర్‌పర్సన్ పి.లక్ష్మీ శారద స్పష్టం చేశారు. శనివారం సూర్యాపేట సమీకృత జిల్లా అధికారుల కార్యాలయ సముదాయం సమావేశ మందిరంలో.. డీఎల్ఎస్ఏ ఆధ్వర్యంలో ఎంపిక చేసిన ఉపాధ్యాయులకు (జిల్లా బాలల పరిరక్షణ అధికారులు) నిర్వహించిన ఒక రోజు అవగాహన సదస్సును జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్, జిల్లా ఎస్పీ కె.నరసింహలతో కలిసి ఆమె జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా జిల్లా జడ్జి పి.లక్ష్మీ శారద మాట్లాడుతూ ప్రతి ఒక్కరి జీవితంలో బాల్యం అత్యంత కీలకమైన దశ అని పేర్కొన్నారు. ఈ దశలో పిల్లలకు కేవలం తిండి, నిద్ర, చదువు మాత్రమే సరిపోవని,వారి మానసిక, భావోద్వేగ ఎదుగుదలకు తగిన ప్రేమ, సంరక్షణ, సమాన అవకాశాలు అందించాలని సూచించారు. సమాజంలో ఉన్న దురాచారాలు, వేధింపుల నుంచి పిల్లలను కాపాడటంలో ఉపాధ్యాయుల పాత్ర ఎంతో కీలకమని స్పష్టం చేశారు. జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్ మాట్లాడుతూ 7వ తరగతి నుండి 10వ తరగతి వరకు చదివే విద్యార్థుల ఆలోచనా విధానం రూపుదిద్దుకునే దశ అని.. ఈ సమయంలో వారిపై సోషల్ మీడియా, ఇంటర్నెట్ ప్రభావం పడకుండా ఉపాధ్యాయులు గమనించాలని సూచించారు.జిల్లా ఎస్పీ కె.నరసింహ మాట్లాడుతూ..పోలీస్ శాఖ ద్వారా మహిళలు, చిన్నారుల రక్షణ కోసం పోలీస్ భరోసా, పోలీస్ అక్క, షీ టీమ్స్ వంటి అనేక కార్యక్రమాలు విజయవంతంగా నడుస్తున్నాయని వివరించారు. చిన్నారులు ఎలాంటి వ్యసనాలకు, డ్రగ్స్‌కు లోనుకాకుండా జాగ్రత్తపడితేనే వారి భవిష్యత్తు ఉజ్వలంగా ఉంటుందని హితవు పలికారు. ఈ సదస్సులో సీనియర్ సివిల్ జడ్జి, డీఎల్ఎస్ఏ సెక్రటరీ ఫార్హీన్ కౌసర్, అదనపు జూనియర్ సివిల్ జడ్జి మమత, జువెనైల్ జస్టిస్ బోర్డ్ ప్రిన్సిపల్ జ్యుడీషియల్ మెజిస్ట్రేట్ అపూర్వ రవళి, జిల్లా అదనపు కలెక్టర్ బి. హరి సింగ్, విద్యాశాఖ అధికారి అశోక్, జిల్లా చైల్డ్ ప్రొటెక్షన్ అధికారి రవికుమార్, సైకియాట్రిస్ట్ డాక్టర్ ఎం. స్రవంతి, డిడబ్ల్యూఓ నరసింహారావు, మండల విద్యాధికారులు, ఉపాధ్యాయులు, బార్ అసోసియేషన్ అధ్యక్షులు సుదర్శన్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# సురవరం సుధాకర్ రెడ్డి కి ఘన నివాళి



జయశంకర్ భూపాలపల్లి జిల్లా, ప్రజా స్ఫూర్తి: సీపీఐ మాజీ జాతీయ ప్రధాన కార్యదర్శి, మాజీ నల్గొండ పార్లమెంట్ సభ్యుడు, అగ్రనేత కామ్రేడ్ సురవరం సుధాకర్ రెడ్డి ప్రథమ వర్ధంతిని సీపీఐ ఆధ్వర్యంలో శనివారం కొమురయ్య భవన్‌లో నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో సీపీఐ జిల్లా నాయకులు వేముల శ్రీకాంత్, యాదగిరి, పీక రవికాంత్, జనార్ధన్, జంపాల పవన్, నర్సయ్య, గడ్డం స్వరూప, పల్లెర్ల రజిత, మట్టి నాగమణి, వాసం రజిత, సుభద్రమ్మ, వెన్నెల, లక్ష్మి, భాగ్య, ఐలస్వామి తదితరులు పాల్గొన్నారు.

# ప్రజా సంఘాల ఆధ్వర్యంలో హేజోలో కంపెనీ ఎదుట ధర్నా



భువనగిరి, ప్రజాస్ఫూర్తి: పచ్చని పల్లెల్లో బాంబుల్లాగా రియాక్టర్ ని పేల్చుతూ పరిసరాలను పర్యావరణ కాలుష్యానికి గురిచేస్తూ అమాయకమైన కార్మికుల ప్రాణాలతో చెలగాటమాడుతున్న రసాయన కంపెనీలను వెంటనే మూసివేయాలని ప్రజాసంఘాల నాయకులు కల్లూరి మల్లేష్, కోమటిరెడ్డి చంద్రారెడ్డి, బిజెపి జిల్లా అధ్యక్షులు ఊట్కూరి అశోక్ గౌడ్ డిమాండ్ చేశారు. మండలంలోని దోతి గూడెం గ్రామంలో గత రాత్రి హేజోల కెమికల్ కంపెనీలో జరిగిన రియాక్టర్ ప్రమాదంలో మరణించిన ,తీవ్రంగా గాయపడ్డ కార్మికులు ప్రమాద ఘటన నేపథ్యంలో శనివారం ప్రజాసంఘాల నాయకులు గ్రామస్తులతో కలిసి కంపెనీ ఎదుట భారీ ధర్నా నిర్వహించారు. బాధితులకు సరైన న్యాయం అందించాలని డిమాండ్ చేస్తూ నినాదాలు చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నిబంధనలు పాటించకుండా నిర్లక్ష్యంతో ఇద్దరు కార్మికులు మృతి తో పాటు పదిమంది కార్మికుల తీవ్రంగా గాయపడడానికి కారణమైన హేజోలో కంపెనీని వెంటనే మూసివేయాలని వారు డిమాండ్ చేశారు. ప్రతి కార్మికుడు ఐదు కోట్ల రూపాయలు నష్టపరిహారం చేయాలని డిమాండ్ చేశారు. కెమికల్ కంపెనీల ధనార్జనలో పచ్చని గ్రామాలు పూర్తిగా కాలుష్య బారిన పడుతున్నాయని వారు అన్నారు. అదే కాక వారి నిర్లక్ష్య వైఖరి నేడు గ్రామ ప్రజలు పరిసర గ్రామాల ప్రజలు ప్రాణాలకు గుప్పెట్లో పెట్టుకొని బతకాల్సిన పరిస్థితి ఏర్పడిందని వారు అన్నారు. గత జులై నుండి ఇప్పటికి రెండో ప్రమాదమని రియాక్టర్ల పేలుడు దాటికి ఈ ప్రాంతమంతా పూర్తిగాకాలుష్య బారున పడుతుందని వారు అన్నారు .ఇలాంటి నిర్లక్ష్యలకు తావునివ్వకుండా నిబంధన పాటించని కంపెనీలను వెంటనే మూసివేయాలని వారు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు గ్రామ సర్పంచ్ యాట జంగయ్య , మాజీ సర్పంచులు పగిళ్ల రామిరెడ్డి, బాల మల్లేష్,ఉపసర్పంచ్ బద్దం వెంకటరెడ్డి, నాయకులు కోట రామచంద్రారెడ్డి , మేకల రవీందర్ రెడ్డి, మంచాల మధు ,ప్రసాదం విష్ణు, పల్లె కాడి బసవయ్య,యువజన నాయకులు ముద్దం సత్యం, తదితరులు పాల్గొన్నారు.

# ప్రాథమిక పాఠశాలలో ప్రీ ప్రైమరీ, కంప్యూటర్ తరగతుల ప్రారంభోత్సవం

లింగాల ఘణపురం /జనగామ, ప్రజా స్ఫూర్తి : జిల్లా లోని లింగాల ఘణపు రం మండలం, కళ్లెం ప్రాథమిక పాఠశాల లో విద్యార్థుల తల్లిదండ్రులతో సమావే శం నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాలలో నూతనంగా ఏర్పాటు చేసి న ఎల్‌కేజీ, యూకేజీ ప్రీ ప్రైమరీ తరగ తులు,కంప్యూటర్ క్లాసులను ఘనంగా ప్రారంభించారు.ఈ కార్యక్రమానికి గ్రామ సర్పంచ్ బండ శోభారాణి చంద్రమౌళి, ఉపసర్పంచ్ ఆరె సంపత్, వార్డు సభ్యు లు, మండల విద్యాధికారి పడాల విష్ణు మూర్తి, ప్రధానోపాధ్యాయులు వేల్పుల చంద్రయ్య, ఉపాధ్యాయులు లక్కాకుల రాజు, మోహన్ రాజు, బాలకర్ణ, నూత నంగా ఎన్నికైన ప్రీ ప్రై మరీ ఇన్‌చార్జి చిన్నం కావ్య, ఆయా కొండబోయిన స్వాతి,విద్యార్థుల తల్లిదండ్రులు, గ్రామ స్తులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ప్రీ ప్రైమరీ విద్యార్థుల ఆడియో, వీడియో పాఠాల నిర్వహణ కోసం భూషిగంపల ఆంజనేయులు కలర్ టీవీని అందించా రు. ఈ సేవా కార్యక్రమాన్ని గ్రామ ప్రజ లు అభినందిస్తూ,విద్యాభివృద్ధికి ఆయ న చూపుతున్న సేవా దృక్పథాన్ని ప్రశం సించారు.

